

నేటి దినపత్రిక

# సూర్య

బుధవారం
7 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




రాత పూర్వక ఫిర్యాదుతో 25.10.2023న ఒంగోలు వన్‌టౌన్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ, రుణాలు కట్టని మహిళా సంఘాల పేర్లు.

# 'బాలినేని' అనుచరుల బరితెగింపు

ఎమ్మెల్యే అండతో రెచ్చిపోతున్న వైసీపీ నేతలు

భూకబ్జాలు మరువకముందే వెలుగులోకి మరో కుంభకోణం

మెప్మాలో రూ.100 కోట్లపైగానే అవినీతి

డ్వాక్రా మహిళల రుణాల పేరుతో బ్యాంకు రుణాలు పక్కదారి

దమ్ముంటే మెప్మాలో అవినీతి కుంభకోణంపై 'సిట్' వేయాలి

అసలు దోషులను గుర్తించి శిక్షించాలి, వైకాపా కేటుగాళ్ళ ఆట కట్టించాలి

బాధిత మహిళలకు అండగా తెలుగుదేశం పార్టీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అండదండల తో వారి అనుచరులు రెచ్చిపో తున్నారని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు విమర్శించారు. భూకబ్జాలతో పాటు డ్వాక్రా మహి ళలను సైతం వదలం లేదంటూ ధ్వజమెత్తారు. మంగళవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో పలు విషయాలు మాట్లాడారు. ఎన్నడూలేని విధంగా ఒంగోలు నియోజకవర్గంలో భూ కబ్జాలు జరిగాయన్నారు. బాలినేని అనుచరులు బరితెగించి రెచ్చిపోతున్నారన్నారు. ఖాళీ భూమి కనబడితే కబ్జానే. సిట్ వేసినా వారి వలలో తిమింగళాలు తప్పించుకొని చేపలు మాత్రమే చిక్కాయన్నారు. ఒంగోలులో భూ కబ్జాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగాయి. ఈ క్రమంలో మరో కుంభకోణం వెలుగు చూసింద న్నారు. తాజా డ్వాక్రా గ్రూపుల్లో రూ.100 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బాలినేని అండదండలతో వారి అనుచరులు, పార్టీ ముఖ్య నేతలు మహిళలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు తీసుకొని ప్రభుత్వ రుణాలు పక్కదారి పట్టించారన్నారు. సుమారు 46 వేల మంది డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలకు కుచ్చి టోపి పెట్టారన్నారు. వైసిపి నేతలు అరాచకాలకు ఎవరు బలైపోయారో తేల్చాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. దమ్ముంటే డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన రూ.100 కోట్ల అవినీతిపై సిట్ వేయాలని డిమాండ్ చేశారు. మెప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్పీలపై ఎంక్వయిరీ వేసి ఈ కుంభకోణంలో భాగస్వాములైన వైసిపి నేతలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా కోర్టులో వైసీపీ దోషిగా నిల్చోవాల్సి వస్తుందని

మిగతా 3లో

ఎమ్మెల్యే ఏలూరి కేసులో 41ఏ నోటీసులిచ్చి వివరణ తీసుకోండి

హైకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గిన పోలీసులు

కర్రలు, కారం పొట్లాలతో తనిఖీలకు రావడం ఏమిటి: ఏలూరి

అక్రమ ఓట్లపై కేసులు వేసినందుకే ఎమ్మెల్యే ఏలూరిపై వేధింపులు

# పోలీసులకు చీవాట్లు

సూర్యప్రతినిధి, ఒంగోలు

అక్రమ కేసుల్లో హైకోర్టు చీవాట్లు.. సిఆర్‌పిసి 41ఏ ఉద్దేశాన్ని మార్చేస్తున్నారు. నోటీసులు ఇవ్వకుండా అరెస్టు ఏమిటి.. ఎమ్మెల్యేలు, ఎంపిలు అరెస్టులకు భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి.. ఓ ఎమ్మెల్యే అరెస్టు చేస్తామంటున్నారని వచ్చారంటే ఏమని అర్థం చేసుకోవాలి అంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసులో రాష్ట్ర పోలీసులకు చీవాట్లు పెట్టి నోటీసులిచ్చి ఎమ్మెల్యే ఏలూరి నుంచి వివరణ తీసుకోవాలంది.

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఏడేళ్ల లోపు జైలు శిక్షకు

మిగతా 3లో



# కౌరవ కుట్రలను ఛేదిస్తున్న అర్జునుడు ఏలూరి

రాజకీయ లబ్ధి కోసం ఏలూరిపై వైకాపా వేధింపుల పర్వం

తెలుగుదేశం పార్టీ విచ్ఛిన్నం కోసం వైకాపా వేధింపులు

ఏలూరి నెలకొల్పిన కంపెనీలపై ఉద్దేశపూర్వకంగా దాడులు

ఏలూరిపై అధికార పార్టీ నేతల ఆక్రోశం.. పోలీసుల అత్యుత్సాహం

వేధింపులకు వెరవక బెదరక ఎమ్మెల్యే న్యాయ పోరాటం

అక్రమ కేసులో హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే ఏలూరి

న్యాయస్థానంలో అంతిమ విజయం ధర్మానిదే

సూర్యప్రతినిధి, ఒంగోలు

అధికార పార్టీ నేతల ఆక్రోశం.. పోలీసులు అత్యుత్సాహం.. అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపులు.. కౌరవ కుట్రలను అర్జునుడిలా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వైకాపా కుట్రలను ఛేదిస్తున్నారు... ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులుగా పోరాటం.. ప్రజలకు అండగా వారి పక్షనా ఉద్యమంలా ముందుకు వెళుతున్నారు. తెలుగుదేశం పార్టీ

మిగతా 3లో

# భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మా ణాలకు, ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, డిఈఈలు, ఏఈలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో అమలు జరుగుచున్న హౌసింగ్ ప్రోగ్రాం, ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం అమలు, ఉపాధి హామీ పథకం అమలు తీరు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, జగన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం అమలు, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం రిజిస్ట్రేషన్, డైరీ యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి స్టేజిల వారీగా లక్ష్యాలను నిర్ధేశించడం జరిగిందని, అందు కనుగుణంగా అధికారులు నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధి లోపల పూర్తి చేయాలని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ మోడ్ కింద నిర్దేశించిన గృహ నిర్మాణాలు పూర్తికాక పోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఎట్టిపరిస్థితుల్లోనూ లక్ష్యాలను అధిగమించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన ప్రాధాన్యత భవన నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్

మిగతా 3లో



12 లో...

# జగన్‌ను ఇంటింటికి పంపేందుకు సిద్ధంగా ప్రజలు

పోతురాజు కాలువ నిర్వాశితులకు అండగా ఉంటాం

2, 3 డివిజన్లలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

కాలనీల్లో ఇంటింటా పర్యటించిన దామచర్ల జనార్ధన్

## నూతన కమిషనర్ రాకతో బాపట్లలో పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం బాపట్ల పట్టణంలోని మచ్చావారి పాలెం వద్ద గల త్రవ్వకాలువలో పూడికల తొలగింపును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. బాపట్ల పట్టణంలోని మురుగు కాలవలను పూడికలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల పట్టణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఏఈ, ఉమామహేశ్వర రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ డి నజీర్, సానిటరీ సెక్రటరీ రెడ్డి అంకమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరిక



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, వెస్ట్ బాపట్ల పంచాయతీ, నాగేంద్ర పురం గ్రామానికి చెందిన 41మంది వైసిపి కార్యకర్తలు బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమం లో బాపట్ల మండల అధ్యక్షులు ముక్కముల సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన నిమ్మగడ్డ శ్రీరామ్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: నూతన లోహ ఆక్సైడ్ నానో నిర్మాణాల ద్వారా దృశ్య కాంతి సమక్షం లో టెట్రా సైక్లిన్ ను కాంతి ఉత్ప్రేరక అధోకరణం చెందించుట అనే అంశం పై బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం హెచ్ఓడి డాక్టర్ వి అరుణ పర్యవేక్షణలో చేసిన పరిశోధన కు గాను బాపట్ల కు చెందిన శ్రీరామ్ నిమ్మగడ్డ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా ప్రదానం చేశారు.

## బాపట్ల జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్‌గా అంగలకుదురు నటరాజన్



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ విజయవాడ, నక్కల రోడ్డు, సూర్యారావుపేట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి అధ్యక్షురాలు, దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదగా బాపట్ల జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా అంగలకు దురు నటరాజన్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది అంగలకుదురు నటరాజన్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో కన్వీనర్ గా నియమిం చినందుకు అధ్యక్షురాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అందరినీ కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు.

# వ్యవసాయ యంత్రాలు పనిముట్లు పై రెండు రోజులు అవగాహన సదస్సు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల రెండు రోజుల ట్రాక్టర్ వ్యవసాయ పరికరాల మరమ్మతులు, నిర్వహణ కార్యక్రమం లో రైతులకు మరియు గ్రామీణ యువతకు శిక్షణ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. డిడి స్మిత్ మాట్లాడుతూ ట్రాక్టర్, వ్యవసాయ పరికరాల ప్రాథమిక మరమ్మత్తులు తెలిసి ఉంటే నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడంతోపాటు ఉపాధి కూడా లభిస్తుంది. ఈ గ్రామీణ యువత మరమ్మత్తుల మీద దృష్టి సారిస్తే ట్రాక్టర్, యంత్రాల విఫనిలో మంచి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేట్ డిన్ డాక్టర్ వై రాధా ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ కళాశాల బాపట్ల వారు మాట్లాడుతూ యంత్రాల నిర్వహణపై పత్తి రైతుకు తెలిసి ఉండాలి అన్నారు. మొదటిగా ట్రాక్టర్ యొక్క మరమ్మత్తులు, నిర్వహణపై జాన్డీర్ ట్రాక్టర్స్ నుండి పి ప్రసాద్ టెర్రిటరీ కస్టమర్ మేనేజర్ ప్రాథమికంగా తీసుకోవలసిన జాగ్రత్తలను విపులంగా వివరించారు వివరించిన దానిని జాన్డీర్ ట్రాక్టర్ దగ్గర ప్రదర్శనగా చేసి చూపించారు. వివిధ భాగాలను వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. తరువాత రైతులకు రోటవేటర్ మల్చర్ మరియు స్లాషర్ పై మరమ్మతుల గురించి డాక్టర్ బి హరిబాబు కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ చాలా విపులంగా వివరించారు. తరువాత కళాశాలలో ఉన్న యంత్రాల యొక్క ఉపయోగాలను వాటి ఖర్చులను డాక్టర్ బి రాజు కిరణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ మరియు యంత్రాల మరమ్మత్తు కొరకు జాన్డీర్ ట్రాక్టర్ వారు శక్తిమాన్ ట్రాక్టర్ కంపెనీ వారు తమ యంత్రాలను తీసుకొచ్చి సిబ్బందితో ప్రదర్శించారు అలానే కార్యక్రమంలో జాండర్ ట్రాక్టర్ కంపెనీ నుండి పి తేజశ్రీ టెక్నికల్ మార్కెటింగ్ మేనేజర్, శక్తిమాన్ ట్రాక్టర్ నుండి మిస్టర్ రోహిత్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 40 మంది జమ్ములపాలెం రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు కళాశాల అధ్యాపక చేసే సిబ్బంది డాక్టర్ బి జాన్ వెస్లీ, ప్రొఫెసర్ డి విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి వీరప్రసాద్, డాక్టర్ ఏ అశోక్ కుమార్, అధ్యాపక సిబ్బంది, డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎ అశోక్ కుమార్ ఏఐసిఆర్పి ఎఫ్ఐఎం స్కీం వారు పాల్గొన్నారు.

## విశ్వవిఖ్యాత గాయనీ మణి లతా మంగేష్కర్ ద్వితీయ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నైటింగేల్ ఆఫ్ ఇండియా,క్వీన్ ఆఫ్ మెలోడీ, వాయిస్ ఆఫ్ ద మిలీనియమ్ అనే బిరుదులతో లతా మంగేష్కర్ ప్రసిద్ధి నొందారని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. 1974 సంవత్సరంలో ప్రపంచంలోనే అత్యధిక పాటలు పాడిన గాయనీ మణిగా లతా మంగేష్కర్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదయ్యారని తెలియజేశారు .సాహితీ భారతీ ఆధ్వర్యంలో జరిగిన లతా మంగేష్కర్ ద్వితీయ వర్ధంతి సభకు రావూరి నరసింహా వర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా కవి వైద్య విద్వాన్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ లతా మంగేష్కర్ కు 6 ఫిలింఫేర్ అవార్డులు లభించాయన్నారు.3 జాతీయ స్థాయి అవార్డులతో వారు సత్కరించబడ్డారన్నారు. వారు పద్మభూషణ్, పద్మ విభూషణ్ భారతరత్న వంటి ప్రతిష్టాత్మక బిరుదులతో సన్మానింపబడ్డారని తెలియచేశారు.మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ లతా మంగేష్కర్ దాదాపు 36 భాషల్లో 30 వేల పైచిలుకు పాటలు పాడి విశ్వవ్యాప్త సంగీత ప్రియులను అలరించారన్నారు .ఆదం షఫీ మాట్లాడుతూ సత్యం శివం సుందరం, ఏ మేరె వతన్ కే లోగో ,నా కోయీ ఉమంగ్ హై,తుమ్ హీ మేరి మందిర్ వంటి అద్భుత గీతాలను ఆలా పించారన్నారు .ఈ సభలో ఎన్ కృష్ణ, ఎం జాకబ్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు పిహెచ్ సి ఆవరణలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఆశా వర్కరు వివాహ వయస్సును ప్రజలకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా యుక్త వయసులో రక్తహీనతను నివారించాలని పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని క్షయ, నిమోనియా, కుష్టు, శ్వాస కోస వ్యాధులపై అవగాహన కల్పించాలని మరియు ఈ నెలలో జరగబోవు నులిపురుగుల దినోత్సవం రోజు ఆశాలు తప్పకుండా హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలి: జెల్ది భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్దీ భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ అధికారం కోసం వందలాది అబద్ధాలు ఆడి అధికారం చేపట్టిన తర్వాత దేశ ప్రజల మధ్య కులాల కుమ్ములాటలు పెట్టి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సందర్భంగా విభజన హామీలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు ఇస్తానని, విశాఖ రైల్వే జోన్ వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు కర్మాగారం అంటూ అమలు కాని హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయటం జరిగిందని, కేంద్రంలో అధికారం కోసం యువతకి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ద్వారా నిరుద్యోగ సమస్య తీరుస్తానని, నల్లధనం వెలికి తీసి కుటుంబానికి 15 లక్షలు జమ చేస్తానని అంటూ అధికారంలోకి వచ్చి ప్రవేశపెట్టిన నాలుగు బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అన్యాయం చేస్తూ వారం రోజుల క్రితం జరిగిన ఐదో బడ్జెట్లో కనీసం ఆంధ్ర పూసే ఎత్తకుండా పూర్తిచేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు, యువత తగిన గుణపాఠం రానున్న ఎన్నికల్లో చెప్పాలని సిపిఐ గా ప్రజలను కోరారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో డి హెచ్ పి ఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) 2024 నూతన సంవత్సర డైరీ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బక్క రామకృష్ణారెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి, ఏ శ్రీనివాసరావు, కొచ్చెర వినయ్ రాజు, అశోక్, జలీల్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన పార్టీ రాష్ట్ర రీజినల్ ప్రసిడెంట్‌గా నక్కా రత్నదాస్



నగరం, మేజర్ న్యూస్: దళిత బహుజన పార్టీ రాష్ట్ర రీజినల్ ప్రసిడెంట్‌గా మండల కేంద్రమైన నగరం గ్రామానికి చెందిన నక్కా రత్నదాస్‌ను నియమిస్తూ మంగళవారం జాతీయ పార్టీ ఫౌండర్ & ప్రసిడెంట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఈ పదవిలో 2024 నుంచి 2026వ సం వత్సరం వరకు అనగా మూడు సంవ త్సరాల పాటు కొనసాగుతారని ఆ ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రత్నదాస్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన ఇతర కులాల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి అన్ని ప్రాంతాల్లోని నాయకులు, కార్యక ర్తల తో సంప్రదించి శక్తివంచన లేకుండా తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన కృష్ణస్వరూప్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చీకటి జీవోలు తేవడంలో జగన్ దిట్ట: గుమ్మడి సాంబశివరావు



రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకు జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలు తేవడంలో మంచి అనుభవం ఉందని బి.జె.పి.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్మడి సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక తాలూకా ఆవరణలో న్యాయవాదులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 33వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో బిజెపి పట్టణ అధ్యక్షులు అన్నం సాయి వరప్రసాద్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, బిజెపి ఎస్.సి.మోర్చా జిల్లా అధ్యక్షులు బేతపూడి వెంకటేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ కే మణి యాదవ్, పట్టణ అధికార ప్రతినిధి పిన్ని సాయిశివరావు బిజెపి నాయకులు సిహెచ్ కిషోర్ బాబు, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, న్యాయవాది బోయిన్ ఉయ్యూరు, ముత్తిరెడ్డి ముక్తేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు, కేసన కృష్ణా రావు,లు న్యాయవాదులకు మద్దతుగా దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ రైతులలు న్యాయవాదులు నష్టపోయే విధంగా జగన్ రెడ్డి చీకటి జీ వో తెచ్చారని ఈ జీవో వల్ల అండదండలు ఉన్న వారు అదరించి బెదిరించి పేదల వద్ద నుంచి భూమిని లాక్కునే ప్రయత్నాలు జరగడానికే ఈ జీవో పని చేస్తుందని ప్రతి ఒక్కరు జీవో పట్ల అవగాహన కలిగి న్యాయవాదులకు మద్దతు తెలపాలని గుమ్మడి కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసర వెంకట గోపాలరావు, దారం సాంబశివరావు, న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# కౌరవ కుట్రలను ఛేదిస్తున్న అర్జునుడు ఏలూరి

**మొదటి పేజీ తరువాయి** వర్గీయులను ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర వేధింపులకు గురి చేస్తూ జరుగుతున్న అధికార పార్టీ వికృత క్రీడకు అడ్డుకట్టవేసేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు అండగా ఉంటూ అగ్రభాగాన నిలుస్తున్నారు.

ప్రజాదరణ పొందుతున్న ఎమ్మెల్యే ఏలూరిపై ప్రభుత్వ పెద్దలు కక్షపూరితంగా వ్యవహరిస్తూన్నారు. ఆయన ఫౌండర్‌గా ఉన్న కంపెనీలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అయినా ఎక్కడ వెనకడుగు వేయకుండా అధినేత చంద్రబాబుకు, లోకేష్‌కు సన్నిహితంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అటు ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలను ఇటు ఉమ్మడి గుంటూరు నేతలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషిస్తూ తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్నారు. దీంతో వైసిపి ప్రభుత్వ పెద్దలు పలుమార్లు ఎమ్మెల్యే ఏలూరి ఆర్థిక మూలాలపై దెబ్బ తీస్తూ కుట్రపూరితంగా వ్యవహరిస్తూ వేధిస్తున్నా ఎక్కడా వెన్ను చూపలేదు. మనసులోని వేదనను తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అభిమానులకు బహిర్గతం చేయకుండా న్యాయ పోరాటం సాగిస్తున్నారు.

**టిడిపిని విచ్ఛిన్నం చేసేందుకు వైకాపా కుట్రలు**

తెలుగుదేశంపార్టీలో రాష్ట్రస్థాయి, పార్లమెంట్ స్థాయిలో కీలక భూమిక పోషిస్తూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిని దెబ్బతీసి కంచుకోటగా ఉన్న పార్టీని విచ్ఛిన్నం చేయాలని కుట్రలను వైకాపా పెద్దల పన్నాగాలను ఎమ్మెల్యే ఏలూరి పటా పంచలు చేశారు. వేల సంఖ్యలో ఫారం 7 దరఖాస్తులు చేసి కేవలం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు వైకాపా నేతలు చేసిన కుయుక్తులను న్యాయస్థానం ద్వారా ఎండగట్టి భారీ మూల్యం చెల్లించేలా నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయించారు. దీంతో ప్రభుత్వ పెద్దలు ఏలూరి సాంబశివరావుపై కక్ష కట్టి వేధింపులు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన నెలకొల్పి వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న పరిశ్రమలపై దాడులు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. అక్రమ కేసులు అంటగట్టి ఆర్థిక మూలాలు దెబ్బ తీయాలని, ఆయన మంచితనాన్ని ప్రజాభిమానాన్ని ప్రతిష్టను దెబ్బతీసేందుకు అధికార దర్పంతో కుట్రలకు పాల్పడుతుంది.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాడుతూ....**

వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్యే ఏలూరిపై కక్ష కట్టి వేధింపులకు గురి చేస్తున్న న్యాయస్థానాలపై ఉన్న నమ్మకంతో ఏలూరి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అన్నదాతల శ్రేయస్సు కోసం నమ్మకం విశ్వాసం విశ్వాసనీయతతో అంచెలంచెలుగా ఎదిగి దేశంలో అగ్రభాగాన నిలిచిన ఎమ్మెల్యే ఏలూరికి సంబంధంలేని కంపెనీపై వైసీపీ కుట్రలకు పాల్పడుతుంది.

రాజకీయ లబ్ధి కోసం ఏలూరిపై, ఆ కంపెనీలపై అక్రమ కేసులు బనాయించి వేధింపుల పర్వానికి తెర లేపింది. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు రైతన్నల్లో నమ్మకం పెంపొందించేందుకు న్యాయ పోరాటానికి సంసిద్ధమై నిలిచారు.

# ప్రభుత్వ పథకాలను దివ్యాంగులంతా సద్వినియోగం చేసుకోవాలి

**దివ్యాంగులకు ఉపకరణములను పంపిణీ చేసిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా**



మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులుకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఐఏఎస్ అన్నారు. మంగళవారం మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఉపకరణముల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు, జిల్లా మేనేజర్ జి అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు సహాయ సంస్థ చైర్మన్ కుమారి ముంతాజ్ పటాన్ ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కోట్లాది రూపాలు వెచ్చిస్తూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. చైర్మన్ కుమారి ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు చేస్తున్న పథకాలను వివరించారు. అందరూ సంఘటితమై ముఖ్యమంత్రినీ ఆశీర్వదించాలని కోరారు. సభాధ్యక్షురాలు అర్చన మాట్లాడుతూ 2020లో కేంద్ర ప్రభుత్వ సంస్థ అలింకో వారు మార్కాపురంలో ఉపకరణాలకు 157మంది లబ్ధిదారులును ఎంపిక చేసినట్లు తెలిపారు. వారందరికీ ఈ రోజు బ్యాటరీ ట్రై సైకళ్లు, వీల్ చైర్స్, చంక కర్రలు చెవిటి మిషన్‌లును ఉచితంగా అందచేశామన్నారు. వవిశిష్ట అతిదిలుగా మార్కెట్ కమిటీ చైర్మన్ షంషీద్ అలీ బేగ్ మున్సిపల్ చైర్ పర్సన్ బాలమురళీకృష్ణ, ఎంపిపి అరుణా రెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారి సాయి శంకర్, ఎంపీడీఓ చందన, మార్కెట్ యార్డ్ డైరక్టర్ లక్ష్మి ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభత్వం దివ్యాంగులకు పెన్షన్ పెంపు, బ్యాటరీ ట్రై సైకళ్లు మూడు చక్రాల స్కూటర్లు అందిస్తున్నట్లూ తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులుతో పాటు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## అందరివాడు మన జగనన్న :డాక్టర్‌డాక్టర్ దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మహిళా అభివృద్ధికి చేయూతనిస్తూ నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభిస్తూ మన అందరివాడు మన జగనన్న మళ్లీ అవకాశం ఇద్దాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అని కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు పూర్తిస్థాయిలో నాలుగు విడతల వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారని కనిగిరి వైసీపీ ఇంచార్జ్, హనుమంతునిపాడు మండల జెడ్పీటీసీ, దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాకముందు 27 వేల కోట్ల పొదుపు సంఘాల రుణాలు ఉన్నాయని వాటన్నిటిని నాలుగు విడతలుగా జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమం లో మండల ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పీసీపల్లి జడ్పీటీసీ ఓకేరెడ్డి, హనుమంతునిపాడు యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, గురుప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, హెచ్‌ఎంపాడు సర్పంచ్ రాజారావు, జేసిఎస్ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, రైతు విభాగం అధ్యక్షులు సాంబశివారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి,వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ దద్దాల పరిచయ కార్యక్రమం విజయవంతం చేయండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో వైసీపి కార్యాలయంలో బుధవారం ఉదయం వైసీపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ వైసీపి నాయకులు ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), పలువురు నాయకులు వైసీపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వైసీపి కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించి వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇటీవల నియోజకవర్గ వైసీపి ఇంచార్జిగా యువకుడు, విద్యావంతుడు, వెనుకబడిన వర్గాలకు చెందిన హనుమంతునిపాడు జడ్పీటిసి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను నియమించినందున బుధవారం మొట్టమొదటి సారిగా మండలానికి వస్తున్నందున ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని డాక్టర్ దద్దాలకు ఘనస్వాగతం పలికి అనంతరం జరుగు పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపి శ్రేణులకు పిలుపునిచ్చారు.



# పోలీసులకు చీవాట్లు

**మొదటి పేజీ తరువాయి** వీలున్న కేసులలో సిఆర్‌పిసి సెక్షన్ 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడానికి ప్రయత్నించడం ఏమిటని మండిపడింది. మంగళవారం రెండవ రోజు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిపింది. కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో 41ఏ నోటీసు నిబంధనలు అనుసరిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఏపీ పోలీసులు మెమో దాఖలు చేశారు. ఏపీ పోలీసుల మెమోలోని వివరాలను హైకోర్టు నమోదు చేసింది. నోటీసులు ఇచ్చి ఎమ్మెల్యే ఏలూరి వివరణ తీసుకోవాలని ఏపీ పోలీసులకు హైకోర్టు సూచించింది. సోమవారం విచారణలో హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పోలీసులు అరెస్ట్ చేస్తారని ఎంపీ ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఏలూరి కోర్టును ఆశ్రయించి ముందస్తు మధ్యంతర బెయిలు మంజూరు చేయాలని సిఆర్పిసి 41ఏ నిబంధనలు పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని రెండు అనుబంధ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు పై విధంగా స్పందించింది. దీంతో రెండవ రోజు 41ఏ నోటీసులు ఇస్తామని పోలీసులు కోర్టుకు విన్నవించారు.

**కర్రలు, కారం పొట్లాలతో తనిఖీలకు రావడం ఏమిటి**

గ్రానైట్ ఫ్యాక్టరీలలో అనుమతులు లేకుండా వైసీపీ నేతలతో తనిఖీలు చేస్తున్న మైనింగ్ అధికారులను ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. కర్రలు కారం పొట్లాలతో తనిఖీలకు రావడం ఏమిటని నిబంధనలు తుంగలో తొక్కి ఇలా వైసీపీ నేతలతో వచ్చి దురుసుగా ప్రవర్తించడాన్ని ఆయన తప్పు పట్టారు.

ఈ నేపథ్యంలో రాజకీయ కక్షలో భాగంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజ మానులు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాయి ంచారు. ఎమ్మెల్యే ఏలూరి అనుచరులు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ కేసులో ఎమ్మెల్యే ఏలూరిని ఏ8గా చేర్చి అరెస్టు చేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి పోలీసుల తీరుపై హైకోర్టును ఆశ్రయించారు.

**కోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గిన పోలీసులు**

ఎమ్మెల్యే ఏలూరిని అరెస్టు చేయడంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం 41 ఏ నోటీసులు ఇవ్వకుండా తదుపరి చర్యలు పూనుకోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని 41ఏ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఆరుగురు అరెస్ట్ చేసి జైలుకు పంపడాన్ని హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించింది.

**అక్రమ ఓట్లపై కేసులు వేసినందుకే వేధింపులు**

పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన వేలాది మంది ఓట్లు తొలగించేందుకు ఫాం7లు దరఖాస్తు చేశారు. దీనిలో ప్రభుత్వ యంత్రాంగం వైసిపి నేతలకు అనుకూలంగా వ్యవహరించడం నిబంధనలు తుంగలో తొక్కడంతో పూర్తి సాక్షాదారాలతో ఎమ్మెల్యే ఏలూరి హైకోర్టు ను ఆశ్రయించారు. దీంతో హైకోర్టు పలువురు పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కొందరు ప్రభుత్వ పెద్దలు అధికార యంత్రాంగం వైసీపీ నేతలు కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసేందుకు పావులు కదిపారు. కోర్టు తీర్పుతో యంత్రాంగం అప్రమత్తమైంది.

# భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** క్లినిక్‌ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 1080 భవనాలు చేపట్టగా ఇప్పటి వరకు 821 భవనాలు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన భవనాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి అయిన భవనాలను త్వరగా ప్రారంభించుకొని వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ నెల 9వ తేదీన నేషనల్ డీ వార్మింగ్ డే సంధర్భంగా జిల్లాలోని అన్నీ స్కూల్స్, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేయడం జరుగుతుందని, అందుకనుగుణంగా మున్సిపల్ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం పటిష్టంగా విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ధేశించిన లక్ష్యం మేరకు డైరీ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సిఈఓ జాలి రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి పేరయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి శ్రీనా రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ శ్రీ కొండయ్య, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రాజ్యలక్ష్మి, సచివాలయాల నోడల అధికారి ఉషారాణి, జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ పిడి శ్రీమతి వసుంధర, క్షేత్ర స్థాయి నుండి మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓ , సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'బాలినేని' అనుచరుల బరితెగింపు

**మొదటి పేజీ తరువాయి** హెచ్చరించారు. వైసిసీ నేతల చెరలో దగాపడ్డ మహిళల న్యాయం కోసం నేరుగా టిడిపి కార్యాలయానికి రావాలని, మీకు పార్టీ ఉండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, షేక్ కఫిల్ భాష, పి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# భట్టిప్రోలులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం మం డల స్థాయిలో,స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వచ్చిన అర్జీలను, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను సత్వరమే పరిష్కరించారు. మండలంలో అధిక సంఖ్యలో భూ వివాదాలు ఉన్నట్లు గమనించి త్వరితగతి న పరిష్కరించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా 351 దరఖాస్తులు, పలువురు అందించి నట్లు ఆయన తెలిపారు.సభకు రాకముందు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. రికార్డులను పరిశీలించారు.అనంతరం భట్టి ప్రోలు బౌద్ధ స్తూపాన్ని సందర్శించి, ప్రదక్షిణ పదం ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చీమకుర్తి శ్రీధర్,రేపల్లె ఆర్డీఓ బిఎస్ హిలా షారోన్, తహసీల్ధారు సుభద్ర,ఎంపీడీవో జేబీవీ మల్లికా ర్జునరావు,ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వ రరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలా జీ,భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ మయిచన్నయ్య,వివిధ శాఖల జిల్లా,మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## శానిటరీ నాప్కిన్స్ పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనక్రాంతి ట్రస్ట్ విజయవాడ వారు మార్కాపురంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండు లక్షల విలువైన శానిటరీ నాక్పిన్స్‌ను పంపించడం జరిగింది. మార్కాపురంలో వివిధ కళాశాలల్లో చదువుతున్న విధ్యార్థినులకు పంపిణీ చేయడం జరిగింది అందులో భాగంగా మంగళవారం శ్రీరెడ్డి మహిళా కళాశాలలోని 500 మంది విద్యార్థినులకు శానిటరీ నాక్పిన్స్ ను పంపిణి చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో సేవా కార్యక్రమ నిర్వాహకులు గోళ్ళ వరలక్ష్మి, ఇందు మతి, కొల్లి విజయలక్ష్మి, చిలకల అపర్ణ, శ్రీలత, గుంటక వనజాక్షి, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొనడం జరిగింది.

## నాటుసారా స్థావరంపై ఎస్ఐ నరసింహారావు మెరుపుదాడి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామ అటవీ ప్రాంతంలోని నాటుసారా స్థావరంపై మంగళవారం ఎస్ఐ నరసింహారావు మెరుపుడాడి చేశారు. నాటుసారా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 11 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, అమ్మడం నేరమని, ఎవరైనా తయారు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన అన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న రవీంద్ర రెడ్డి



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న ఎస్సీ రవీంద్ర రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కొల్లూరు మండల పరిధిలో ఉన్న సమస్యలు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విలేకరులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



మార్టూరు, మేజర్‌న్యూస్: దర్శి నాగరాజుపల్లి హైస్కూల్ లో 300 మంది బాలబాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య గురించి పాటల రూపములో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం ప్రశ్నల సమాధానం చెప్పినవారికి పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, రోటేరియన్ కొయ్యలమూడి హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల మనుగడంతా పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య మీదే ముఖ్యంగా ఆధారపడి వున్నదని అలాగే తల్లితండ్రులను, గురువులను గౌరవించడం మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో జాష్టి సాంబశివరావు, చెన్నుపాటి బసవరాములు, షేక్ ఖాజా హుస్సేన్, మోటుపల్లి అంకయ్య, సామినేని జయరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిక్షణం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్నారని ఎంఎస్ ఎంఇ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బద్రీనాథ్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు ఆధ్వర్యంలో ఉద్యోగులతో రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్ ఆత్మీయ సమావేశం మంగళ వారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మేడా బద్రినాథ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరగని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, వాటి ఫలితంగానే నేడు పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. సాంకేతిక పరమైన కారణాలతో విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్ అందడం లేదని, అయితే ఈ సమస్యకు త్వరలోనే ప్రభుత్వం నుండి పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా పేదలకు ఎక్కడ ఆగకుండా సంక్షేమ పథకాలు ద్వారా నిధులను నేరుగా తమ తమ అకౌంట్ లోకి జమ కావడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రజలకు పారదర్శకమైన పాలన అందుతుందని ఎంఎస్ఎంఈ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశం అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు శంకర్, సంఘం నాయకులు పాలెం చెంచయ్య తదితరుల ఆధ్వర్యంలో మేడా బద్రీనాథ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## వల్లూరమ్మ ఆలయం ధర్మప్రచార వారోత్సవాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సూచనలు, సలహాలు దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం, హిందూ ధర్మాన్ని మరింతగా వ్యాప్తి గావించటం కోసం టంగుటూరు మండలం, వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మప్రచార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా దేవాదాయశాఖాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రారంభించారు. మంగళవారం వల్లూరు గ్రామంలో శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా అష్టోత్తర పూజ జరిగింది. తదుపరి తీర్ధ ప్రసాదాలు వితరణ జరిగినది. వల్లూరు గ్రామంలో మేళతాళాలతో, విశేష పుష్పాలంకరణతో ధర్మప్రచార రథోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీఅమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన సంకీర్తణలు ఏర్పాటు చేశారు.కార్యక్రమాల్లో కాలే శ్రీనివాసులు, దేవదాయ ధర్మాదయ శాఖ పరిశీలకులు సి.హెచ్. వేణుగోపాల్, మండ్లమూరు గ్రూప్ కార్యనిర్వహణాధికారి కార్తిక్, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలియజేశారు.

## ముస్లిం మైనారిటీ యూత్ అధ్యక్షుడిగా షేక్ అక్రమ్ నియామకం



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ యూత్ అధ్యక్షునిగా షేక్ అక్రమ్‌ను రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ ఆదేశాలతో మార్టూరు పట్టణ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీర్సా బాబు, బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షుడు షేక్ గడ్డం మస్తాన్వలి చేతులమీదుగా నియమాక పత్రాన్ని యూత్ అధ్యక్షుడిగా అక్రమ్ అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ అక్రమ్ మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలోని ముస్లింల ఐక్యత కొరకు, నియోజవర్గంలోని పేద ముస్లింల అభ్యున్నత కొరకు పాటుపడతానని ప్రభుత్వం ద్వారా పేద ముస్లింలకు రావలసిన పథకాలను అందేటట్లు ప్రయత్నిస్తానని, ఈ పదవి నాకు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీకి, ప్రధాన కార్యదర్శి షేక్ మీరస బాబుకి, షేక్ గడ్డం మస్తాన్వలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మీర్సా బాబు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం గుంటూరులో రాష్ట్రస్థాయి ముస్లింల ఐక్యత సమావేశం నిర్వహిస్తున్నామని అందుకు గాను ముస్లింలందరూ ఈ సమావేశానికి విచ్చేసి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షులు షేక్ గడ్డం మస్తాన్వలి మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో దామాషా ప్రకారం ముస్లింలకు సీట్లు కేటాయించాలని ఇరు పార్టీల వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కరీముల్లా పాల్గొన్నారు.

## అపరిచితులు నిప్పంటించడంతో కాలిపోయిన వరికుప్ప

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వ్యక్తులు వరికుప్పకు నిప్పంటించడంతో కాలి బూడిదయిపోయిన సంఘటన మండలంలోని పల్లికోన గ్రామంలో చోటుచేసు కుంది.సేకరించిన వివరాల ప్రకారం పల్లెకోన గ్రామ పొలాలలో నగరం మండలం,కొలగాని వారి పాలెం గ్రామానికి చెందిన కొండపల్లి సుబ్బారావు,య 1.25 లు వరి పంట సాగు చేశాడు.వేసిన వరికుప్పను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరికుప్పకు నిప్పు పెట్టటం తో పూర్తిగా కాలిపోయింది.బాధితుడికి రూ 80 వేలు నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేసినట్టు తెలియ వచ్చింది.

## ప్రజారోగానికి జగనన్న ఆరోగ్య సురక్ష

- సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించి వైద్యసేవలు అందిస్తున్నట్లు సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పెదరాజుపాలెం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సర్పంచ్, అధికారులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించి ప్రముఖ వైద్యులచే వైద్యపరీక్షలు నిర్వహించి ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రత్యేకంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఉపయోగిం చుకావాలని అన్నారు. అనంతరం పలు వురికి ఆరోగ్య సురక్ష కిట్లు అం దజే శారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ జి.కృష్ణయ్య, సర్పంచ్ నాగమణి ఎల్ల య్య, ప్రభుత్వ వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఉమ్మారెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామానికి చెందిన ఎట్ర అంజిరెడ్డి కుమారుడు సురేంద్రరెడ్డి ఇటీవల చీరాల సమీపంలో బైక్ పై నుంచి అక్టోబర్ నెలలో కింద పడి తీవ్ర గాయాలవ్వడంతో గుంటూరు రమేష్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొందాడు.శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారి సిపార్సుల తో సి ఎం రిలీఫ్ ఫండ్ 3 లక్షలు మంజూరు చేయించి చెక్కును అంజిరెడ్డి దంపతులకు అందజేశారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో వన్ డే సృజన శిబిర్ అవగాహన కార్యక్రమం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బి ఇ సి- ఐ ఐ సి సృజన శిబిర్- వ్యవస్థాపక సంసిద్ధత శిబిరంపై ఒక రోజు వర్క్‌షాప్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. డాక్టర్ సి చంద్రమౌళి ఇంక్యుబేషన్ మేనేజర్ ఏఐసి-ఎస్ కే యు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఇది క్యాంపస్‌లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ అవసరంపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్, ఐఐసి ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మీ శ్రీనివాస్ ప్రస్తుత యుగంలో సమస్య గుర్తింపు, ఆలోచనల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఐఐసి బృందాన్ని బిఇసి అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు అభినందించారు.

## రైతులకు రుణమాఫీ ప్రకటించాలి



పామూరు, మేజర్‌న్యూస్: పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకొని రుణమాఫీ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పేరం రఘునాథరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు రెండు లక్షల వరకు అన్ని రకాల పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. కరువు, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంటల భీమా పథకం వెంటనే చెల్లించాలన్నారు. కౌలు రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.15వేలు సాగు సహాయం అందించాలని కోరుతూ ఈ నెల 8న ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల వద్ద జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ప్రసాదు, మహేష్ పాల్గొన్నారు.

## చావలిలో జనసేన, టిడిపి నేతకు ఘన స్వాగతం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలంలోని చావలి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసరావు,లక్ష్మి ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు,దాసరి శ్రీనివాసరావు మనవరాలు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు,ఈ సందర్భంగా జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్, నక్కా ఆనందబాబు,గాదె వెంకటేశ్వరరావు కు ఘన స్వాగతం పలికారు,కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఉసా రాజేష్, గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దండే సుబ్బారావు, దాది సీతారామయ్య, ధర్మేంద్ర, గోపాలం సుబ్బారావు, రవికాంత్,హరిదాసు గౌరీ శంకర్, హాజరయ్యారు.

# రాళ్లపల్లిలో 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రాళ్లపల్లి గ్రామ పార్టీ కడియం లక్ష్మయ్య తగరం రాజారత్నం, గ్రామ మహిళా అధ్యక్షురాలు మేడబోయిన కుమారి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, తెలుగుదేశం కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజలను పట్టించుకోకపోవడం అధిక పనుల భారం మోపుతూ నవరత్నాల పేరుతో ప్రజలను వంచించిందని అన్నారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల పడుతున్న కష్టాలను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు పేరుకు అన్ని చేసినామని చెబుతూ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ క్రమంలో టిడిపి కండువల కప్పుకున్న వారిలో వేంపాటి వెంకటేశ్వర్ రెడ్డి, తగరం చిన్న పుల్లారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, వెంపాటి తిరుపతిరెడ్డి, తగరం నతనీయులు, తగరం కొండయ్య, తగరం రాజేష్, సకిలి నీటి యాకోబు, సకిలనేటి సూరి, యరాశి రమణయ్య, యారాశి వెంకటస్వామి, రాయల చెంచయ్య, శ్రీను, రాపాటి వెంకటేశ్వర్లు, వంగపాటి అల్లూరి, లింగం రామనారాయణరెడ్డి, నరసారెడ్డి, రేగలగడ్డ చిన్న నరసయ్య, గుర్రపు శాల గుంటయ్య, కడం వెంకటేశ్వర్లు, మేడ పైన కుమారిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి గోడగట్ల హరికృష్ణ, చిలకల కృష్ణారెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కలం ఇంద్ర భూపాల్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు విజయభాస్కర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, చందా బాలకాశి రెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరిని కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైసీపీ నాయకులు కదిరిబాబురావును నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం శీలంవారిపల్లె కదిరి క్యాంపు కార్యాలయంలో తాజా రాజకీయాలు గురించి చర్చించారు. అదేవిధంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజాస్పందన బాగా ఉన్నట్లు ప్రజలలో ఎటువంటి వ్యతిరేకతలేదని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు అపూర్వ విశ్వాసం ఉందని పలువురు కదిరిబాబురావు దృష్టికి తీసుకువచ్చారు.ఈసందర్భంగా కదిరిబాబురావును కలిసినవారిలో సిఎస్ పురం జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, అయ్యలూరివారిపల్లె సర్పంచ్, నియోజకవర్గ వైసీపి నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, భైరవకోన చైర్మన్ సిద్దు బ్రదర్స్, మండల వైసీపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, కదిరి రమణయ్య, పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, వెంగనగుంట, ఆనికాల్లపల్లె సర్పంచులు మద్దిశెట్టి శైలజ నరసింహ, చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి, నాయకులు శ్రీరామ శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, గుత్తి రాజా, కావిటి సుబ్బయ్య, మునగల నారాయణరెడ్డి, తోట వెంకటేశ్వర్లు, బోయిన మహేంద్ర, అహ్మద్, ఎస్సీ నాయుడు, ఖాదర్, రహిమాన్, ఫయాజ్, మస్తాన్ వలి, గోను చంద్రశేఖరరెడ్డి, రాఘవరెడ్డి, యం.ప్రతాప్, కాశిరెడ్డి, ఆంజనేయరెడ్డి, పలువురు నియోజకవర్గ నాయకులు, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, కదిరి అభిమానులు పాల్గొన్నారు.

## కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు: పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని శేష మహల్ కాంప్లెక్స్‌లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పట్టణ బూత్ ఇన్చార్జిలు, ఫోర్‌మెన్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, బాట్ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, షేక్ ఖాజా రంతుల్లా, దేవరపు మాల్యాద్రి, హజరత్, ఆర్‌ఆర్ రఫీ, పత్తు మస్తాన్, సాంబయ్య, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ నేషనల్ దోబీ సింగ్ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుపతి నుండి విజయవాడ వరకు పాదయాత్ర చేపట్టారు. దీనిలో భాగంగానే మంగళవారం 16 రోజుల పాటు చేపట్టిన పాదయాత్ర మార్టూరు గ్రామానికి చేరుకుంది. ఈ బృందాన్ని పర్చూరు నియోజకవర్గం రజక సంఘ అధ్యక్షులు పోలూరు సింగయ్య స్వాగతం పలికారు. మార్టూరు కూరగాయల మార్కెట్ నుండి రాజుపాలెం డొంక వరకు సంఘీభావ యాత్ర సాగించారు. ఈ యాత్రలోఅన్నవరపు నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుండి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అనేకసార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది అన్నారు. కానీ ఇప్పటివరకు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ఏ పార్టీ కూడా చొరవ చూపలేదని అన్నారు. రజకులకు ఆర్థికంగానూ రాజకీయంగాను సామాజికంగానూ అభివృద్ధి చెందనీయకుండా వాళ్ళ స్వప్రయోజనాలకు వాడుకుంటూ రజకులను అన్యాయం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పార్టీ నేతలు సత్వర చర్యలు చేపట్టి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని, దీనిపై నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అద్దేటి అనిల్ కుమార్, ముక్తి పాటి సాయిబాబా, ముక్తి పాటి పర్వతాలు, కుందుర్తి పాపారావు, వాడాల శ్రీనివాసరావు, పోతవరం సుబ్బారావు, పోలూరు రాజు, భీమవరపు రాము, తాటివారిపాలెం ఉమ, బాపట్ల బీసీ సంఘం నాయకులు బాపట్ల రవికుమార్, రజకులు పాల్గొన్నారు.

## తాగునీటి చెరువు కాపాలదారుని కుటుంబంకు సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామ త్రాగునీటి చెరువు కాపాలదారుడు నక్కా రాముడు అనారోగ్యంతో మృతి చెందారు.అతని కుటుంబ సభ్యులకు పంచాయతీ నిధులు10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి కర్లపాలెం మండల రైతు కన్వీనర్ తోట వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి వీరాస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీని విజయవంతం చేయాలి

**- మండల టిడిపి అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి**



తాళ్లూరు, మేజర్ న్యూస్: నేడు తాళ్లూరులో గల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద జయహో బీసీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుచున్నది. తాళ్లూరు మండలంలోని ఎంపీడీవో ఆఫీసు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద జయహో బిసి సభ కార్యక్రమం నిర్వహి చడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికిపాటి వెంకట, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రవికుమార్ పాల్గొనుచున్నారు. తాళ్లూరు మండలంలో గల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్క రూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు.

## సీపీఎస్ రద్దు హామీ నెరవేర్చాలి

**-వినతి పత్రం అందించిన ఉద్యోగులు**



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని హామీని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భట్టిప్రోలు వచ్చిన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ను జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ'' దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల లో పాత పెన్షన్ విధానాన్ని పునర్దరించారని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే రాబోయే ఎన్నికల్లో సి పి యస్ ఉద్యోగులు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.జిల్లా ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, పుల్లయ్య,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు రోడ్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 4వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. కోవూరు రోడ్డు 4వ లైన్ నుంచి 7వ లైన్ వరకు ప్రాంతాల్లో రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదని పరిసరాలన్నీ కంపు కొడుతున్నాయని స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి



తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, కందుకూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడమే లక్ష్యం అని, ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి కోతలు కోశారని విమర్శించారు. మరి వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్కచోటైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చెత్తతో పేరుకుపోయిన సైడ్ కాలువలు, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలకు నాగేశ్వరరావును తీసుకెళ్లి స్థానికులు చూపించారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తూ, కనీసం చెత్తను కూడా తొలగించలేని చెత్త ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం పాతిక కోట్లు ఇచ్చేస్తున్నా అని జగన్ ఊదరగొట్టారని, ఆ సొమ్ములు ఎందుకు తీసుకు రాలేకపోయారో స్థానిక శాసనసభ్యుడు సమాధానం చెప్పాలన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించగల సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరేనని, ఈసారి అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, షేక్ సలాం, ముచ్చు వేణు, షేక్ రూబీ, సయ్యద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## గంధమహోత్సవంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని హజరత్ సయ్యద్ జహంగీర్ మలంగ్ షా అవులియా గంధ మహోత్సవంలో కందుకూరు నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముస్లింల ఆహ్వానం మేరకు కార్యక్రమంలోపాల్గొన్న నాగేశ్వరరావు మజార్ పై చాదర్ సమర్పించి, అనంతరం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ముస్లిం నాయకులు షేక్ రఫీ, షేక్ రూబీ, నజీర్, ఫిరోజ్, అహ్మద్ బాషా, వలి భాష పాజిల్, రెహమాన్, కాలేషా, మాభాష, జిలాని, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను, చుండూరు శీను, ముప్పవరపు వేణు తదితరులు పాల్గొన్నారు.





## ఒబ్బాపురంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

దర్శి, మేజర్‌న్యూస్: నియోజక వర్గంలోని దొనకొండ మండలం దొనకొండలోని ఒబ్బాపురంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చీరాల ఇంచార్జ్ యం.యం.కొండయ్య యాదవ్, దర్శి నియోజకవర్గ పరిశీలుకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, నాయకులు కొమ్మతోటి సుబ్బారావు, వెంకటస్వామి, సుబ్బారావు, తోహిద్, గాలెయ్య, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచయ్య, లక్ష్మిరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది టిడిపి ప్రభుత్వమే



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాదరణతో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధీమా వ్యక్తం చేశారు. త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోగల అన్ని గ్రామాల వెనుకబడిన తరగతుల బీసీ సామాజిక వర్గాలు జయహో బీసీ గర్జన సభను త్రిపురాంతకం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం మండలంలోని బీసీ సామాజిక వర్గాలుకుచెందిన అన్ని వర్గాల ప్రజలు పనుల కాలం కావడం చేత సాయంత్రం ఏడు గంటలకు త్రిపురాంతకం గ్రామంలోని ప్రధాన రహదారిలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజ్, మాజీ అధ్యక్షులు మోట కట్లశ్రీనివాస్ రెడ్డి, ఊట్ల సీతారామయ్యలు మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు దేవినేని చలమయ్య, నాసర్ రెడ్డి, ఏడుకొండలు వెంకటేశ్వర్లు అల్లూరరెడ్డి వీరితోపాటు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సంయుక్తంగా మోటార్ సైకిల్‌కు పార్టీ జెండాలు కట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం పిలుపునిచ్చిన ఉత్సాహపరిచే పాటలను డీజే సౌండ్ సిస్టంతో త్రిపురాంతంలోని కంకణాలపల్లి రోడ్డు నుండి దేవాలయం దిగువభాగంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో జయహో బీసీ గర్జన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార వైకాపా పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనతో ప్రజలు విసిగిపోయారని ప్రజావ్యతిరేక పాల్పడే పార్టీకి తగిన గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అందుకు నియోజకవర్గ ప్రజలంతా ఐక్యత భావంతో ఆనంద ఉత్సాహాలతో ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిని గెలిపిస్తే అధికారం తెలుగుదేశం పార్టీ దేనని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత ప్రజా సమస్యలను పరిష్కరించి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని అభివృద్ధి సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేసేటువంటి గొప్ప మేధావి. మంచి విజన్ గల పారదర్శకత పాలన గల రాజకీయ అనుభవాల గొప్ప నాయకుడని చంద్రబాబు పాలనపై ఎరిక్షన్ బాబు ప్రజలకు తెలుగుదేశం పార్టీ సేవలను చంద్రబాబు పరిపాలన గుర్తు చేశారు. కార్యక్రమం అనంతరం నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మండల పార్టీ నాయకులు భోజన సదుపాయం కల్పించారు. ఇంత గొప్పగా జరిగిన మండలంలో తెలుగుదేశం పార్టీ గ్రూప్ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం పనిచేస్తున్నారన్న విమర్శలు విన వస్తున్నాయి. ఇదే అదునుగా భావించి అధికార పార్టీ అభ్యర్థి నియోజకవర్గ నాయకులు మరల అధికారపార్టీ అభ్యర్థి విజయ సాధన కోసం ఎత్తుకుపైయత్తువేసి విజయం కోసం పావులు కదుపుతున్నారని సమాచారం. ఈ విషయంలో ఉభయ పార్టీలు గెలుపు కోసం ఎవరు గెలుపు సాధిస్తారో వేచి చూడాల్సిందే మరి.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సయ్యద్ జిలాని బాషా అధ్యక్షతన 46వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన తెలిపారు.ప్రతి




సబ్జెక్టును విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాజీ ప్రిన్సిపాల్ శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలను సందర్శించిన ప్రొఫెసర్ అలెక్స్ ఎబుల్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి ఉత్తర్వులు మేరకు ప్రొఫెసర్ అలెక్స్ ఎబుల్ కొలంబియా యూనివర్సిటీ స్కాలర్ అసోసియేటివ్ ప్రొఫెసర్స్ మండలంలోని కరేడు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ఏవిధమైన మెరుగైన విద్యా సౌకర్యాలు ఉన్నాయి. సాంకేతిక పరంగా



ప్రభుత్వం ఎలాంటి మెరుగైన అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తుంది, విద్యార్థులు వాటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ ట్యాబులను అందజేస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఐ.యఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేసిందని వాటి ద్వారా విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. నెల్లూరులో జరిగిన విద్యా సదస్సులో అన్ని రాష్ట్రాల్లో కల్ల ఆంధ్రప్రదేశ్ మెరుగైన సాంకేతికపరమైన విద్యను అందిస్తున్నదని వక్తలు తెలిపారని అలెక్స్ ఎబుల్‌కి తెలిపారు.

## సెయింట్ ఆన్స్‌లో 35వ భద్రతా వారోత్సవాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జాతీయ సేవా విభాగం వారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించినట్లు, క ళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావులు సంయుక్తంగా తెలియజేశారు. సదస్సులో డిస్ట్రిక్స్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఆర్ సురేష్, చీరాల యూనిట్ ఆఫీస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇ న్స్పెక్టర్ బి.కిషోర్ బాబు, డాక్టర్ ఎ. నరేంద్రలు పాల్గొన్నట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. సదస్సులో జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి ఆర్.సురేష్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగడానికి గల



కారణాలను వివరించారు. డాక్టర్ ఎ.నరేంద్ర మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన మొదటిగంటలోగా, క్షతగాత్రులను ఆసు పత్రిలో చేర్పించాలని, దానివలన వారిని ప్రాణాపాయం నుండి రక్షించవచ్చన్నారు. ఆ గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారని తెలిపారు. సద స్సులో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, డాక్టర్ డి.జ్యోతి స్వరూప్ పాల్గొన్నారు.





# వేసవి కాలం ప్రారంభం కాకముందే తాగు నీటి కష్టాలు

**ఉపన్యాసాల దిట్ట మౌలిక వసతుల కల్పనలో ఖాళీ తట్ట కోన**

**ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా?**

**నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ**

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మంచినీటి చెరువును ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం కాకముందే త్రాగు నీటి కష్టాలు ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్ణనాతీతం. బాపట్ల మున్సిపాలిటీ అధికారులు, నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం అధికారులు ముందుచూపు లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలెనే నేడు ఈ దుస్థితి వచ్చింది. బాపట్ల పట్టణంలో జనాభా పెరిగిన మంచినీటి చెరువు ఒక్కటే వుంది. పేరుకేమో జిల్లా తెచ్చాము అని గొప్పలు చెపుతున్న నాయకులు ఇప్పటి వరకు రెండో మంచినీటి చెరువును ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు.మోటార్లు చెడిపోవడం వలన గత రెండు నెలలుగా నీటిని చెరువులోకి పంపక పోవడం వలన నేడు చెరువు అడుగంటిన పరిస్థితి నేడు నెలకొన్నది అన్నారు. ఈ మంచినీటి చెరువు నందు 100హెచ్ పి పంపింగ్ వుంది కానీ 80 హెచ్ పి పంపింగ్ పనిచేస్తుందని అది కూడా నిన్నటి నుండి మోటార్లు పనిచేస్తున్నాయని అన్నారు. రెండు మోటార్లు ఇంకా పనిచేయడం లేదు ఇలా అధికారులు, అధికారపక్ష నేతలు పట్టించుకోకపోవడం వలనే ప్రజలకు త్రాగునీటి ని ఏర్పాటు చేయలేకపోతున్నారన్నారు.ప్రతి రోజు ప్రజలకు మంచినీటిని సరఫరా చేయలేని అధికారులు, అధికారపక్ష నేతలు మనకు అవసరవా?. అసలే ఒక్క ప్రక్కన దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇంకో ప్రక్కన త్రాగు నీరు రోజు మార్చి రోజు సరఫరా చేస్తున్నారు. అధికారపక్ష నేతలు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల సమస్యలు నేడు పట్టించుకోవడం లేదన్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక పాలనకు తగిన గుణపాఠం తప్పకుండా చెపుతారన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు తాత జయప్రకాష్ నారాయణ, తోట నారాయణ, గొలపల శ్రీనివాసరావు, విన్నకోట వీరయ్య నాయుడు, పసుమర్తి యలమంద, బొడ్డు గోవింద్, దార అశోక్, యవల శ్రీనివాసరావు, చాప సోమయ్య, మస్తాన్ వలి, ఏసోబు, ఖాన్, రాఘవేంద్ర, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి , సోమ శేఖర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీట్లు కేటాయింపులో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

**దామచర్లను కోరిన సుజన్ మాదిగ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగలను మరొకసారి మోసం చేయవద్దని, జనాభా ధామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ను కలిసి ప్రకాశం జిల్లాలో మాలల కంటే మాదిగలు జనాభా ప్రకారం ఎక్కువ అని, 2011 ప్రభుత్వ జనాభా లెక్కల ప్రకారం ఒక లక్ష 67 వేల మంది మాదిగలు ఎక్కువని, కానీ కేవలం జనాభా మాత్రమే ఎక్కువ కానీ, మాదిగలను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారు కానీ, నాయకత్వం వైపు తీసుకెళ్లడం లేదని ఆయన జనార్ధన్‌తో అన్నారు. ప్రకాశం జిల్లాలో మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉండే, సంతనూతలపాడు మాలలకు కేటాయించారని, అదేవిధంగా కొండేపి మాలలకు కేటాయించారని, ఇక గెలవలేని సీటు ఎర్రగొండపాలెం మాదిగలకు కేటాయించడం వెనక పెద్ద కుట్ర ఉందన్నారు. రాబోయే ప్రభుత్వంలో ఈ జిల్లాలో మాదిగలకు స్థానం లేకుండా చేస్తున్నారని, ఆయన వివరాలతో సహ జనార్ధన్‌కు చూపించారు. గతంలో సంతనూతలపాడుకు మాదిగల్లో పాలపర్తి డేవిడ్ రాజు నిలబడితే గెలిపించామని, అదేవిధంగా ఆదిమూలపు సురేష్ నిలబడితే గెలిపించామని ఎందుకు మీరు సంతనూతలపాడు టికెట్‌ను మాదిగలకు కేటాయించడం లేదని ఆయన అడిగారు. ఈ జిల్లాలో తప్పనిసరిగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని, సంతనూతలపాడు, కొండేపి రెండు నియోజకవర్గాల్లో ఒక మాదిగకు అవకాశం కల్పించాలని జనార్ధన్‌తో అన్నారు. అందుకు దామచర్ల జనార్ధన్ మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులతో మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని, తప్పనిసరిగా రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇత్తడి కుమార్, జయ కుమార్, అభిషేక్, శేఖర్, విజయరాజు, యోహాను, తదితరులు పాల్గొన్నారు.

## తూనికల కొలతల అధికారులు తనిఖీలు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలో కందులాపురం పంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్‌లోని మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాప్‌లో మంగళవారం తూనికల కొలతలశాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో విక్రాయిస్తున్న వస్తువులు, బిల్లులు తనిఖీ చేశారు. బిల్లులు లేకుండా విక్రాయిస్తున్న వివరాలు నమోదు చేసుకున్నారు. ఇటీవల కాలంలో రాజస్థాన్ ఎలక్ట్రికల్ షాపుల్లో డూప్లికెట్ ఎలక్ట్రికల్ వస్తువులు, వైర్ల విక్రయం పెరిగి పోతుంది. లక్షల రూపాయలు పెట్టి నూతన గృహాలు నిర్మించుకుంటున్న ప్రజలు నకిలీ వస్తువులు కొనుగోలు చేసుకొని తీవ్రంగా నష్టపోతున్నారు. డూప్లికెట్ వస్తువులు, బిల్లులు లేకుండా విక్రాయిస్తున్న నకిలీ వస్తువులను అరికట్టెందుకు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలక్ట్రికల్ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అధికారులు సూచిస్తున్నారు. మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాపుపై రెండు కేసులతో పాటు పట్టణంలో మరో మూడు కేసులు నమోదు చేసినట్లు తునికల కొలతల శాఖ అధికారి రియాజ్ తెలిపారు.

## అరాచక పాలనను గద్దె దించాలి: కల్యాణ్ ముత్యాల

**81వ రోజు జనచైతన్య యాత్ర అన్నవరప్పాడులో పర్యటన**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అరాచక పాలనను గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల హెచ్చరించారు. డివిజన్ అధ్యక్షులు మద్దిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా 81వ రోజు జనచైతన్య యాత్రలో భాగంగా ఒంగోలులోని 15వ డివిజన్‌లో అన్నవరప్పాడులో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఉష ఆకుపాటి,మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు, వీర మహిళ అనూష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను,జనసేన నాయకులు కిరణ్ శనగల, అవినాష్ నాయుడు పర్చూరి, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## ఉగ్ర ముందస్తు జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముందస్తు పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండల టిడిపి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అభిమానుల హర్షధ్వానాల మధ్య డాక్టర్ ఉగ్ర కేక్ కటింగ్ చేయగా పలువురు అభిమాన నాయకుడు ఉగ్రకు కేక్ తినిపించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపునకు బీసీలు కృషి చేయాలి:ఎంఎం కొండయ్య యాదవ్



దొనకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని బీసీలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బీసీలు అందరూ కష్టపడి పనిచేయాలని చీరాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎంఎం కొండయ్య యాదవ్ అన్నారు. దొనకొండలోని ఓబ్బాపురం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంగళవారం రాత్రి ఎంఎం కొండయ్య ఆవిష్కరించి పూలమాలలు వేశారు. అనంతరం జయహొ బీసీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి ప్రభుత్వంలో బీసీలకు పథకాలతో పాటు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి వారికి పథకాలు అందకుండా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవకుంటే బీసీలు బతకలేరని అన్నారు నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి పార్టీ పెట్టినప్పటి నుంచి బీసీల పార్టీగానే తెలుగుదేశం పార్టీని పిలుస్తారు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకు నాదెండ్ల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను అనేక విధాలుగా కష్టపెట్టి జైలుకు పంపించిన ధైర్యంగా నిలబడ్డారని ఈ ఐదు సంవత్సరాల అరాచక పాలన చూసి ప్రజలు విసిగిత్తడంతో పాటు జీవించ లేని స్థితికి వచ్చారన్నారు ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, వల్లపునేని వెంకటస్వామి, కొమ్మతొట్టి సుబ్బయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, శృంగారపు నాగ సుబ్బారెడ్డి, మోడీ వెంకటేశ్వర్లు, నిమ్మకాయల సుబ్బారెడ్డి, తోటవెంకటేశ్వర్లు, లక్ష్మణ్ కేశవ, మన్నం గాలయ్య, కమ్మ వెంకటనారాయణ, బసవయ్య, ఎల్లారెడ్డి, విప్పర్ల లక్ష్మీరావు, చెన్నయ్య పత్తి వెంకటేశ్వర్లు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 4న బాపట్లలో జరిగిన ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సీకోకాయ్ కరాటే ఇంటర్నేషనల్,ఏపి విద్యార్థులు ఓవరాల్ చాంపియన్షిప్ విజేతగా నిలిచింది. జిల్లా సంఘ కార్యదర్శి నల్లూరి మోహన్ రావు నేతృత్వంలో 120 విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో ఒంగోలుకి చెందిన శ్రీప్రతిభ, గురుదత్త విద్యార్థులు, జిల్లా అసోసియేషన్ విద్యార్థులకు 6 మందికి గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కాలేజిలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు డా.గుండవరపు రాఘవరావు, ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, నల్లూరి జయప్రకాష్ నారాయణ, డా.మొగిలి దేవ, కరాటే కోచ్‌లు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రామకృష్ణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం కావాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో సెక్టార్ అధికారులు,వివిధ శాఖల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ లను పూర్తిస్థాయిలో అవగతం చేసుకోవాలన్నారు. సామరస్య వాతావరణం లో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని తరువుగా ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. ఇటువంటి అవరోధాలు తలెత్తకుండా ఎన్నికలు సజావుగా జరిపించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులను,సెక్టార్ అధికారులకు పలు అంశాల పై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు, చుండూరు సిఐలు రామకృష్ణ, శ్రీనివాస్ లు ఐదు మండలాల ఎంపీడీవోలు,తహసిల్దారులు, ఎస్సైలు,సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి సభను విజయవంతం చేయాలి

**-నియోజకవర్గ ఇన్చార్జి,తాడికొండ**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన బాపట్లలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో జరిగే,రోడ్ షో, మరియుబహిరంగ సభను విజయవంతం చేయాలని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం గం 2 లకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి బాపట్లలో రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు.కనుక కార్యకర్తలు, అభిమానులు బాపట్లలోని చీరాల రోడ్డు సెంటర్ కు మధ్యాహ్నం రెండు గంటలకల్లా వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు బూరగ సుబ్బారావు,ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల తహసీల్దార్ శ్రావణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



బాపట,మేజర్‌న్యూస్: బాపట్ల తహసిల్దారుగా మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రావణ్ కుమార్ ఎన్నికల బదిలీల్లో భాగంగా బాపట్ల తహసిల్దారు గా వచ్చారు. ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన చిన్నం సుధారాణి పదోన్నతి పై బాపట్ల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గా వెళ్లారు. తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న శ్రావణ్ కుమార్ ను డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, విఆర్వోలు ,కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఎన్‌బి పాలెంలో బూచేపల్లి పర్యటన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగ బోట్లపాలెం గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తారని కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు.

# ప్రజల కోసం మా ఇంటి తలుపు ఎప్పుడు తీసే ఉంటాయి: కోన నిఖిల్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రజలకు ఎలాంటి కష్టం సమస్యలు ఉన్నా సహాయక చర్యలుకావాలన్నామీఅందరి కోసం మా ఇంటి తలుపు ఎప్పుడు తీసే ఉంటాయి అని ఎమ్మెల్యే కోన రఘుపతి తనయుడుకోననిఖిల్అన్నారు.పిట్టలవానిపా లెంమండలంలోని అల్లూరు గ్రామసచివాలయం వద్ద మంగళవారం పెన్షనర్లకు కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాకోన చారిటబుల్ ట్రస్ట్ తరపున కోన నిఖిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగామన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ఎమ్మెల్యే కోన రఘుపతి ఎప్పుడు మీకు అండగా ఉంటారని తెలిపారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మనకు నేరుగా వాలంటరీ వ్యవస్థ ద్వారా అందిస్తున్నారని ప్రతి ఒక్కరు రేపు జరగబోయే ఎన్నికల్లో మీ పెద్ద కొడుకు లైన ఎమ్మెల్యేగా కోన రఘుపతి కి ఒక ఓటు వేసి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరో ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు.అనంతరం పెన్షన్ దారులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు.వైసీపీనాయకులతో వాలంటీర్లతోచర్చించారు.ఈకార్యక్రమంలో మంతెన గంగరాజు, కూసంపూడి దేవేందర్ రాజు,మండే విజయ్ కుమార్, బడుగు ప్రకాష్, ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి , కుంతం అనూష ప్రసన్నరాజు,చేబ్రోలు కృపానందం,దబ్బకూటి మాధవరావు,అశ్విని రెడ్డి, ఉప్పు చెంచులక్ష్మి కృష్ణకుమారి,వాలి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ



బాపట్ల, మేజర్‌న్యూస్: మాల మాదిగల సామాజివర్గాల మధ్యలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకటరావు మాట్లాడుతున్నారని ఏపీ ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బలసాని రామకృష్ణ మండిపడ్డారు. పట్టణంలో ఏపీఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాదిగల పట్ల వెంకట్రావు ఆలోచన విధానం సరిగా లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాలలకే ఎంపీ సీటు కేటాయించాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు..! బాపట్ల జిల్లాలో మాలలు, మాదిగలు చెరిసగం ఉన్న విషయం మీకు తెలియదా అన్నారు. జిల్లాలోని ఏకైక ఎస్సీ నియోజకవర్గం వేమూరు ఓ సీటును వైసిపి, టిడిపి పార్టీలు ఇప్పటికే మాలలకు కేటాయించారని.. ఇక బాపట్ల ఎంపీ సీటు కూడా వారికి కావాలని మల్లెల వెంకటరావు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏదో ప్రజల్లో పేరు తెచ్చుకోవాలని అర్థం పర్థం లేని డిమాండ్ లు చేస్తూ మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాల సామాజిక వర్గం అభ్యర్థులు పోటీ చేసే చోట మాదిగల ఓట్లు అక్కర్లేదా అని ప్రశ్నించారు. గత కొన్నేళ్లుగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో దళితులంతా ఒకటే మాల మాదిగలు అన్నదమ్ముల్లాంటివారని మాయ మాటలు చెప్పి మీ పనులు చక్కబెట్టుకున్న విషయం మర్చిపోయారా అంటూ మల్లెల వెంకటరావును రామకృష్ణ ప్రశ్నించారు. అప్పుడేమో మీ స్వలాభం కోసం దళితులంతా ఒకటే అని చెప్పి తీరా అవసరాలు తీరాక సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడతారా..! అని విమర్శించారు. ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకొని మాదిగ సామాజిక వర్గంపై విషం చిమ్మే ఆలోచనలు మానుకోకపోతే తాము తీవ్రంగా ప్రతిఘటించాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే ఈనెల 25న బాపట్ల లో జరగబోయే మాలల ధూమ్ ధాం సభను అడ్డుకోవడానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్ నాని, సన్నీ జే.రోశయ్య,కె.యెహోషువ,సీ.హెచ్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శాసనసభ్యులు కోన రఘుపతి, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ముఖ్య అతిథిలుగా పాల్గొని 325 మంది పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసాబత్తుని గోపి ,కుంటా సూరయ్య ,గుర్రాల అప్పారావు ,సూరినేని మురళీ కృష్ణ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలలో ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రంను అందించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషలిపి కి కారణమైన భట్టిప్రోలు లిపి,ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్నటువంటి భట్టిప్రోలు లో పేద విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలు,జిల్లా పరిషత్ హై స్కూల్ లేకపోవడం ఈ ప్రాంతంలో పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందకుండా పోతుందన్నారు.భట్టిప్రోలులో ఎయిడెడ్ జూనియర్ డిగ్రీ కళాశాల ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ప్రభుత్వ విద్యను అందించేందుకు అవిదోహదపడ్డాయన్నారు.వాటిని మూసి వేయడం వలన ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు చదువు ల కోసం ఖర్చు పెడుతున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పాదయాత్ర సమయంలో మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ నాలుగు సంవత్సరాలు గడిచి అమలు చేయక పోవడం అన్యాయమని అన్నారు.2020 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వేమూరు నియోజవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి జీవో ఇచ్చింది, అయినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో అధికారులు విస్మరించారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ప్రాంతంలో పేద విద్యార్థులు చదువుకునేందుకు ఈ ప్రాంత పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొ ల్పాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో భట్టిప్రోలు మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు మొహిద్దిన్,జగదీష్, శ్యామ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని అనంతపురం జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కలిశారు. అసెంబ్లీ సమావేశాల కు కేతిరెడ్డి వెళుతు దర్శిలో బూచేపల్లిని కలిశారు. అనంతరం ప్రస్తుత రాజకీ యాల పై ఇరువురు చర్చించుకున్నారు. కేతిరెడ్డి తో ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. అనంతరం రాజధానికి బయలు దేరి వెళ్లారు.

# టీడీపీ సానుభూతిపరులు గణేష్ సమక్షంలో వైసీపీలో చేరిక



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై టిడిపిని వీడి వైసీపీలో చేరుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఈ ఊరి గణేష్ అన్నారు. మంగళవారం 20 కుటుంబాలు రేపల్లె వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ సమక్షంలో వైసీపీలో చేరారు.నిజాంపట్నం మండలం ప్రజ్ఞం పంచాయతీ కేసనవారిపాలెం గ్రామానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు కేసన లక్ష్మయ్య, కేసన వెంకటేశ్వరరావు, కేసన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యేమినేని పానకాలు, యేమినేని వీరనారాయణ, యేమినేని రాఘవయ్య, కేశన రమేష్ బాబు మరియు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చేబ్రోలు వరప్రసాద్, చేబ్రోలు దేవరాజు, ఏలియా మరో 20 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. వీరికి డాక్టర్ గణేష్ పార్టీ కండువా వేసి వైసిపి కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. రేపల్లె నియోజకవర్గం లో గౌడ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తూ డాక్టర్ గణేష్ ను ఇంచార్జిగా నియమించడం పట్ల సీఎం జగన్ కు మీరు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మోపిదేవి ఆశీస్సులతో డాక్టర్ గణేష్ సమక్షంలో రేపల్లెలో వైసిపి విజయకేతనం సాధిస్తుందన్నారు.

## బాపట్లలో యువకుడు హత్య



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల సూర్యలంక రహదారిలో కనకాద్రి నగర్ వద్ద మంగళవారం యువకుడి హత్య పట్టణంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యలంక రహదారిలోని ఓ రెస్టారెంట్ వద్ద జరిగిన ఘర్షణలో పట్టణంలో పెయింటర్స్ కాలనీకి చెందిన గోరంట్ల వెంకట సుమంత్ హత్యకు గురైనట్లు గుర్తించారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. హత్యకు దారి తీసిన కారణాలను సేకరిస్తున్నట్లు పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## నేడు 10వ వార్డులో బూచేపల్లి పర్యటన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో ఎన్నికల ప్రచారంలో శివ జరుగుతుంది అని శివ ప్రసాద్ రెడ్డి వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ ప్రచారంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. లంకోజనపల్లి రోడ్డులో మన దర్శి మన శివన్న కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## నాణ్యమైన పొగాకు ఉత్పత్తితో మెరుగైన ధర లభ్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: నాణ్యమైన పొగాకు ఉత్పత్తి ద్వారా రైతులకు మెరుగైన ధర లభ్యం అవుతుందని వెల్లంపల్లి పొగాకు బోర్డ్ సూపర్నెంట్ సత్య శ్రీనివాస్ అన్నారు. అద్దంకి, కొరిసపాడు మండలాల్లోని గ్రామాల్లో సాగుచేసిన పొగాకు పంటను, కాల్పు మరియు గ్రేడింగ్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన రైతు మిత్ర బృందం పథకంలో భాగంగా పొగాకు పంటలో నాణ్యత, మెలకువల



గురించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏ1 రకం మొత్తం ఒకే చెక్కులో ఉంచినట్లయితే అత్యధిక మద్దతు ధర లభిస్తుందన్నారు. నీటి తడులు తక్కువగా కట్టిన పంటకు మాత్రమే అధిక ధర పలుకుతుందని వివరించారు. మార్చి మొదటి వారంలోగా పొగాకు కొనుగోలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు అధికారులు చలమయ్య, తులసి, రాజ్ కుమార్ తో పాటు వెంకటాపురం సర్పంచ్ అంజిరెడ్డి, పున్నారెడ్డి, శేషారెడ్డి, తదితరులున్నారు.

## కిమ్స్ హాస్పటల్‌చే ఉచిత వైద్య శిబిరం

చీరాల, మేజం న్యూస్: ఒంగోలు కిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం చీరాలలో నిర్వహించారు. స్థానిక చీరాలనగర్(పాత చీరాల)లో మంగళవారం కిమ్స్ హాస్పటల్ వైద్య నిపుణులు పలు రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా కంటి, గుండె, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న సుమారు 260 మందికి వైద్య నిపుణులు



ఉచితంగా వైద్య పరిక్షలు చేసి, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం కిమ్స్ హాస్పటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ షేక్ రఫీ మాట్లాడుతూ కిమ్స్ హాస్పటల్‌లో ఆరోగ్య శ్రీ కార్డుపై కార్పొరేట్ వైద్యం అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజ నేయులు, డాక్టర్ సునీల్, హాస్పటల్ వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్చి పునః ప్రతిష్టలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు చర్చి పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక శాంతి నగర్‌లో నూతనంగా నిర్మించిన కమలమ్మ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి



పునః ప్రతిష్ట మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో విశ్వాసులందరూ పయనిస్తే భవిషత్తు సుఖశాంతులతో విరాజిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, కలవకూరి యానాదిరావు, కంకణాల నాని, ప్రతాప్, జయకుమార్, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, షేక్ సుభాని, కావూరి బాల కోటిరెడ్డి, దైవ సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాంను విజయవంతం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10, 11 తేదీలలో తలపెట్టిన పల్లెకు పోదాం ప్రోగ్రాం చర్చించడం జరిగింది. ఈ మీటింగ్‌లో కేంద్ర పథకాలు ప్రతి కుటుంబానికీ



తెలియచేయడం ముఖ్య ఉద్దేశ్యం ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు కాకునూరు తిరుపాల రెడ్డి, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఓబిసి కార్యదర్శి వీర చక్రం, బిజెపి నాయకుడు బి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### హనిమిరెడ్డికి మద్దతు తెలిపిన కాకాని పాలెం, గరటయ్య కాలనీవాసులు

అద్దంకి, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం, గరటయ్య కాలనీకి చెందిన పలువురు హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయనను తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసేందుకు



తమ సహాయ సహకారాలు అందిస్తామని అద్దంకిలో వైసిపి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలియజేశారు.

## అటవీ పుత్రుల సమస్యలను తెలుసుకున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న దిగువమెట్ట గ్రామంలో అటవీ పుత్రుల జీవనో పాధికి ఫారెస్ట్ అధికారులు కల్పిస్తున్న



అడ్డంకులను వారి అభిప్రాయాలను బిజెపి నాయకులు తెలుసుకున్నారు. వారి సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎం.వి.రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన భూపాల్ యాదవ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్ద లూరు అర్బన్ నూతన సిఐ వీర సోమయ్యను కొంగల వీడు టిడిపి నాయ కులు సర్పంచ్ భర్త భూపాల్ యాదవ్, కొమ్మునూరు సర్పంచ్ రామసుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలి




శారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలతో నూతన సీఐ సోమయ్యను సన్మానించారు. అనంతరం కాసేపు ఆయనతో ఇరువురు ముచ్చటించారు.

## వెలుగొండ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ నిధులు విడుదల చేయాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిపిఎం, రైతు సంఘం, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రస్తు తం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వెలుగొండ ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం నిధులు కేటాయించాలని, 2024 సంవత్సరం వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ




యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలని, వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిఐ షమీ ఉల్లా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌ని దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్




నూతనంగా వచ్చిన ఎస్‌కే షామిఉల్లా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి ఎస్సై వైవి రమణయ్యకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రానున్న ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఎస్ఐ మోహన్ రావు పాల్గొన్నారు.

## యనమల రామక్రిష్ణుడుని కల్సిన పులి వెంకటరావు

చీరాల, మేజర్ న్యూస్: మాజీ మంత్రి యనమల రామక్రిష్ణుడుని అక్కాయిపాలెం ఎత్తిపోతల సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ పులి వెంకటరావు కలుసుకున్నారు. యనమల రామక్రిష్ణుడి నివాస గృహంలో మంగళవారం పులి వెంకటరావు మర్యాద పూర్వకంగా కలుసు కుని, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పులి వెంకట రావు మాట్లాడుతూ నియోజక వర్గంలో యాదవ సామాజిక వర్గాన్ని ప్రాధాన్యతనిస్తూ రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా నాకు



అవకాశం కల్పించాలని వినతిపత్రాన్ని రామక్రిష్ణుడుకి అందజేశామన్నాడు. తాను అందజేసిన వినతిపత్రాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి అందజేయాలని పులి వెంకటరావు యనమల రామక్రిష్ణుడుని కోరినట్లు వెల్లడించారు.

## ఏరియా వైద్యశాల కాంట్రాక్ట్ కార్మికుల నూతనకార్యవర్గం ఎంపిక

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఏరియా వైద్యశాల కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రతినెలా ఒకటో తేదీని జీతాలు చెల్లించాలని పిఎఫ్ సమస్యలు పరిష్కారం కొరకు



కలిసి పనిచేయాలని తెలిపారు. అనంతరం కందుకూరు ఏరియా వైద్యశాల కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా టీ రాజు, బి మరియమ్మ ,కోశాధికారిగా ఎస్కే ఖాజాబీ, ఉపాధ్యక్షులుగా కే చిన్నమ్మాయి, దాసరి సుబ్బులు ,సహాయ కార్యదర్శులుగా గురిజాల ప్రమీల, ఏ విక్టోరియా, కమిటీ సభ్యులుగా జి జార్జి, కే ఏసు కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సిఐటియు నుండి ఎస్సే గౌస్ ఉండాలని నిర్ణయించడం జరిగింది.

## రహదారి భద్రత మనందరీ బాధ్యత

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రహదారి భద్రత మనందరీ బాధ్యత అనే లక్ష్యంతో వాహనదారులు రాకపోకలు సాగించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ రమేష్ సూచించారు. రహదారి భద్రత 35వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సెయింటాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కాలేజి బస్సు డ్రైవర్ల,



విద్యార్థులకు రమదారి భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి ఆర్ రమేష్‌మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పని సరిగా ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్‌లు మాట్లాడకూడదని, మధ్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాహనదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు బి రామకృష్ణారెడ్డి, సిహెచ్ రాంబాబు, సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు బి కిషోర్‌బాబు, యన్ జీవో సాల్మన్, కళాశాల ప్రొఫెసర్ రమణ మూర్తి తదితర అధ్యాపకులు, విద్యార్ధులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సచివాలయం తనిఖీ చేసిన తహసిల్దార్

పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని కొండాయపాలెం సచివాలయాన్ని తహసిల్దార్ మహమ్మద్ జియా మంగళవారం తనిఖీ చేశారు. ఉద్యోగుల వివరాలను, పని తీరును ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. జగనన్న ఇంటి నివేసన స్థలాల రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆయనతో పాటు విఆర్ఓ సుబ్బారావు, పిఎస్ సాయి ఉన్నారు.



## న్యాయవాది కృష్ణారావుపై కేసు నమోదు

పొదిలి,మేజర్‌న్యూస్ : ఒంగోలుకు చెందిన న్యాయవాది ఎం.కృష్ణారావుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రంగారావు తెలిపారు. ముద్దాయిల తరుపున జామీను పొందేందుకు తప్పుడు ధృవపత్రాలను కోర్టులకు సమర్పించిన సంఘటనకు సంబందించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో కనిగిరి జేఎఫ్‌సిఎం కోర్టులో కూడా తప్పుడు ధృవపత్రాలు సమర్పించటంతో కేసు నమోదు చేశారు. తాజాగా పొదిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనం కేసు, కొనకనమిట్ల స్టేషన్ పరిధిలోని రోడ్డు యాక్సిడెంట్ కేసుకు సంబందించి ముద్దాయికి జామీన్ ఇప్పించేందుకు జామీన్‌దారులకు సంబందించి ఆస్థి తప్పుడు ధృవ పత్రాలను స్థానిక కోర్టులో సమరించాడు న్యాయవాది కృష్ణారావు. ఈ విషయమై కోర్టు సూపరిండెంట్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కృష్ణారావుపై రెండు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై రంగారావు తెలిపారు.

## నూతన కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి





పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి నగర పంచాయతీ కమీషనర్‌గా ఎల్. చంద్రశేఖం రెడ్డి బాద్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ డానియేల్ జోషెఫ్ కనిగిరిక బదీలీ అయ్యారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో కమిషనర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి బదిలీపై పొదిలికి వచ్చారు. బాద్యతలు చేపట్టిన చంద్రశేఖరరెడ్డిని కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మల్లిఖార్జునరావు తదితరులు బొకెలు అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్హులైన వారికి సామాజిక పెన్షన్ మంజూరు చేయాలి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జూలై 2023 నుంచి డిసెంబర్ వరకు అప్లై చేసిన సామాజిక పెన్షన్‌లు, బై యాన్యుయల్ శాంక్షన్ కింద జనవరిలో శాంక్షన్ కావాల్సి ఉండగా, అప్లై చేసిన పెన్షన్ లలో కేవలం 10శాతం మాత్రమే ఎంపిడిఓలకు వెరిఫికేషన్ నిమిత్తం పంపి, అవి మాత్రమే జనవరిలో విడుదల చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. మిగతా వాటి గురించి ప్రజలు అడిగితే, కరెంట్ బిల్ కావాలి, ఓటర్ ఐడి కావాలి అని ఒకటికి రెండు సార్లు వెరిఫికేషన్ అని వెనక్కి పంపించడం, తీర ఇప్పుడు రాని పెన్షన్‌ల గురించి ప్రజలు నిలదీస్తుండటంతో ప్రజలకు జవాబు చెప్పలేని పరిస్థితిలో సచివాలయ సిబ్బంది ఉన్నారు. ఈ విషయం గురించి అధికారులకు వాకబు చేస్తే డిఆర్డిఏ, సెర్ప్ నుంచి ఎటు వంటి సమాధానం వారికి రావడం లేదు. కరెంట్ మీటరు నంబర్, ఓటర్ ఐడి అనేది అప్లై చేసేప్పుడు అడగకుండా, ఇప్పుడు అకస్మాత్తుగా కావాలని వెరిఫికేషన్ లో పెట్టి, 78 వేల పెన్షన్ లు వెరిఫికేషన్ అని ఆపేసి, ఎటు తేల్చకుండా, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చివరకు వాటి ఉసే లేకుండా చేశారు. రాని పెన్షన్‌ల గురించి గ్రామాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్‌లపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉంది. పెన్షన్ అనర్హత ఉంటే, ఫలానా కారణం చేత మీకు పెన్షన్ ఇవ్వలేం అని ప్రభుత్వం సదరు పెన్షన్ దారునికి నోటీస్ ఇవ్వాలి, కానీ ప్రస్తుతం రాని పెన్షన్‌ల గురించి అలాంటిది ఏమి లేక పోగా, మళ్ళీ అప్లై చేసుకోండి అని జిఎస్‌డబ్ల్యూఎస్ శాఖ అనధికారికంగా చెప్తున్నట్టు సమాచారం. సంక్షేమ పథకాల ప్రభుత్వం అని చెప్పుకునే వైఎస్సార్సీపి ప్రభుత్వం ఆగిన రూ.78 వేల సామాజిక పెన్షన్లను వెంటనే ఇవ్వాలని, ఇందులో రాజకీయ జ్యొక్యం లేకుండా చూడాలని, అలాగే అనర్హులుగా ఉన్న వారిని తొలగించాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు.



## వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలి

### -సబ్‌కలెక్టర్ విద్యాధరి

కందుకూరు,మేజర్‌న్యూస్: జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా పట్టణంలోని లారీ ఓనర్ అసోసియేషన్ ఆఫీసు వద్ద లారీ ఓనర్లు, డ్రైవర్లు ,ఆటో డ్రైవర్లకు మ్యాక్సీ క్యాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ బి. విద్యాధరి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రహదారి భద్రతపై అవగాహన సదస్సును లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు తగు జాగ్రత్తతో వాహనమును నడుపవలెనని, వాహనమును మనం ఎంత జాగ్రత్తగా నడిపినా ఎదురు వచ్చే వాహనదారుడు కూడా అదే విధంగా జాగ్రత్తగా వస్తేనే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలియజేశారు. అలాగే గుడ్ సమర్థన్ అంశం కరపత్రాలను ఆవిష్కరించి మెడికల్ క్యాంపు ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ డాక్టర్ బి శ్రీకృష్ణవేణి,కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వై సుధాకర్ రెడ్డి, నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోపి నాయక్, కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ సుందర్ రావు, కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఎండి రఫీ , కందుకూరు ఏరియా హాస్పిటల్ సూపరెండెట్ ఎం శకుంతల, ప్రణవి ఐ హాస్పిటల్ డాక్టర్ ప్రశాంతి , డెంటల్ డాక్టర్ మధుసూదన్ రాజు,లారీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ గోపి తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్‌ను కలిసిన జిలానీ బాషా

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి నగర పంచాయతీ కమీషనర్‌గా ఎల్.చంద్రశేఖర్ రెడ్డి బాద్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో కమిషనర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి బదిలీపై పొదిలికి వచ్చారు. బాద్యతలు చేపట్టిన చంద్రశేఖరరెడ్డిని కార్యాలయంలో మాజీ ఉపసర్పంచ్, వైసీపీ నాయకులు షేక్.జిలానీబాష మర్యాద పూర్వకంగా కలిశారు. బొకెలు అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## పెళ్లి రోజున బియ్యాం బస్తాలు అందజేత

చీరాల, మేజర్ న్యూస్: పెళ్లి రోజు సందర్భంగా గీతిక అనురుద్‌లు పేదల అన్నదానం నిమిత్తం బియ్యం బస్తాలను ఆశ్రమాలకు అందజేయడం అభినందనీయమని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రశంసించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గీతిక అనురుద్ పెళ్లి రోజు సందర్భం గా బియ్యం బస్తాలను ఆశ్రమాలకు అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ అనాథ వృద్ధులకు, పేదలకు అన్నదానం చేసేందుకు రామస్థంభంకు ఒక బస్తా బియ్యం, చైతన్య మనో వికాస పునరావాస కేంద్రానికి ఒక బియ్యం బస్తాను దాతలు గీతిక అనురుద్‌లు బహుకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు అమరా వీరాంజనేయులు, చింతా రమేష్, కెవీ సుబ్బారావు, శీరాం రమేష్, పూర్ణ చంద్రరావు, మధుసూధనరావు, రామేశ్వర ప్రసాద్, జీవై ప్రసాద్, చలపతి, నారాయణ మూర్తి, ఎస్‌వీ స్వామి, రవి, రామారావు తదితక వాకర్స్ అసోసియేషన్ సభ్యులున్నారు.



## వ్యాపారసంస్థలకు లైసెన్స్ తప్పనిసరి

కందుకూరు, మేజర్‌న్యూస్: వ్యాపారసంస్థలకు దుకాణాలకు వ్యాపార లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలనని కందుకూరుసహాయ కార్మిక అధికారి పి మేరి సుజాత అన్నారు. కార్మికశాఖ ఆధ్వర్యంలో ఆయజమాన్య సంఘాలలో మంగళవారం సంయుక్త సమావేశం నిర్వహించారు. మేరి సుజాత మాట్లాడుతూ వ్యాపారస్థులు యధావిధిగా లైసెన్స్ తీసుకోవాలని నమోదు ప్రక్రియ ఈనెల 29 లోగా పూర్తిచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యాపార సంస్థల వారిని కలిసి లైసెన్స్ గురించి తెలిపారు. ఈసమావేశంలో వివిధ వర్తక సంఘాలు పాల్గొన్నాయి.



## సహాయకులను వేదింపులకు గురిచేయవద్దు

పొదిలి,మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాలకు సంబందించి బాధితుల తరుపున వైద్యశాలకు వచ్చే సహాయకులను వేదింపులకు గురిచేయవద్దని వైద్యులు, సిబ్బందిని దర్శి ఎంవిఐ పి.రవికుమార్ కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో బాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గుడ్ సమరిటన్(రక్షకుడు) అవగాహన కార్యక్రమం జరిగింది. రవికుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో కూడా సహాయకుడి పట్ల ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడగవద్దని సూచించారు. బాధితులకు సహాయపడే వారికి జిల్లా కలెక్టర్ తరుపున రూ.5వేల ప్రోత్సాహకం కూడా మంజూరు చసే అధికారం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌కె.రఫీ తదితరులు పాల్గొన్నారు.



## అద్దంకి తహసిల్దార్ గా మహబూబ్ సుభాని బాధ్యతలు స్వీకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి తహసిల్దార్ గా షేక్ మహబూబ్ సుభాని బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న జీవి సుబ్బారెడ్డి నెల్లూరు బదిలీ కావడంతో పెదనందిపాడు నుంచి మహబూబ్ సుభాని బదిలీపై అద్దంకి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను డీ టి సుధారాణి, ఆర్ ఐ శంకర్, ఏఎస్ఓ అమర్నాథ్, సీనియర్ అసిస్టెంట్ రమణారావు, సర్వేయర్ శ్రీలక్ష్మి, తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## డాక్టర్ సూరిబాబుకు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం నందు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఓపి సేవలకు కాను, ఆయుష్మాన్ భారత్ కార్డుల గురించి ప్రభుత్వ ఆసుపత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సందర్భంగా అవార్డులు ఇచ్చిన సందర్భంగా గిద్దలూరు అసెంబ్లీ బిజెపి నాయకులు డాక్టర్ సూరిబాబుని సన్మానించడం జరిగింది. అదేవిధంగా కొత్తగా నిర్మాణం జరిగే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినటువంటి కమిటీలో ఇంజనీరింగ్‌లను, డాక్టర్‌తో కలిసి నిర్మాణం అయ్యే హాస్పటల్‌ను సందర్శించడం జరిగింది. కమిటీ సభ్యులతో గిద్దలూరు నియోజకవర్గ బిజెపి నాయకులు నిర్మాణము తొందరగా పూర్తి చేయాలని బిజెపి నాయకులు కోరడం జరిగింది. మేఘ సమస్త నిర్మిస్తున్న ఇంజనీరు శ్రీనివాస్, సందీప్, డాక్టర్ సూపరింటెండెంట్ సూరిబాబు, డాక్టర్ రమణారెడ్డితో కలిసి నిర్మాణమయ్యే ఆసుపత్రిని సందర్శించి తొందరగా పూర్తి చెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఓబిసి కార్యదర్శి వీర చక్రం, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, గిద్దలూరు బిజెపి మాజీ అధ్యక్షుడు బాదం జై ప్రకాష్ పాల్గొనడం జరిగినది.



## మద్యం తాగడానికని తీసుకువెళ్లి హత్య

### - మూడు రోజుల్లోనే హత్య కేసు నిందితులు అరెస్ట్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బోడపాడు రోడ్డులో మూడు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తిది హత్యగా నిర్ధారణ. స్థానిక పట్టణ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మరియు తమ సిబ్బందితో కలిసి మూడు టీములుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకొని స్థానిక సిఐ ఆవుల వెంకటేశ్వర్లు విచారణ కొనసాగించగా మార్కాపురం పట్టణానికి చెందిన నల్లబోతుల రవి శేఖర్, మోతుకూరి పవన్ కుమార్‌లు నేరం అంగీకరించడంతో నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని. స్థానిక సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సై అబ్దుల్ రెహమాన్, మంగళవారం ప్రకటనలు తెలిపారు. కోర్టుకు హాజరు పరచడం జరిగిందని తెలిపారు.



## వివాదాస్పదమైన కాలువ పనులను పరిశీలించిన సబ్‌కలెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్: బండపాలెం, శ్రీరామ్ కాలనీ లో నిర్మిస్తున్న ప్రధాన కాలువ ను మంగళ వారం కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి పరిశీలించారు. నిర్మి స్తున్న కాలువను అధికారులు కొలతలు వేయకుండా ఏవి ధంగా పనులు మొదలు పెట్టారని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. వెంటనే ముందు సర్వే చేసి కొలతలు వేసి నిబంధన ప్రకారం కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రిపోర్ట్ వచ్చేంతవరకు కాల్వపనులను నిలిపివేయాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ రథసారథి సీఎం జగన్మోహన్ రెడ్డి

## - అద్దంకి వైసిపి ఇంచార్జ్ హనిమిరెడ్డి





పంగులూరు, మేజర్ న్యూస్: మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం ముఖ్యమంత్రి జగనన్న వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అండగా నిలుస్తున్నారని అద్దంకి నియోజకవర్గ వైయ స్సార్సిపి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. . జె.పంగులూరు మండలంలోని ఉన్నత పాఠశాలలోని వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి నియోజక వర్గం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ పానెం చిన్న హానిమిరెడ్డి పాల్గొన్నారు. పంగులూరు విచ్చేసిన హనీమిరెడ్డికి మండల వైసిపి కన్వీనర్ స్వయంపు హనుమంతరావు , మండల నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ముందుగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పానెం చిన హనిమి రెడ్డి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు జగనన్న ఆసరా పథకం ఎంతో దోహద పడుతుందని అన్నారు. అద్దంకి నియోజక వర్గం ప్రజలు నన్ను ఎంతగానో ఆదరిస్తున్న ప్రజానీకానికి నేను ఎంతో రుణపడి ఉంటాన న్నారు. రాష్ట్రంలో జగనన్న ఎన్నో సంక్షేమ పథ కాలను అందిపుచ్చుకోని కుటుంబాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో చేయని అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో జరిగింది, నిరుపేద కుటుంబాల కోసం అనేక సంక్షేమ పథకాలు ద్వారా రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలు లభ్యదారులకు నేరుగా అకౌంట్ లో పడేలా బటన్నొక్కారని అన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చిన రెండు నెలల్లోనే జగన్మోహన్ రెడ్డిని గమనిస్తుంటే రాష్ట్ర అభివృద్ధే తన తపనతోను అనేక సంక్షేమ పథ కాలు అందించి పతి పేదవాడు బ్రతికేలా ప్రజా ప్రతి పాలన ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో మీకోసం అనేక సంక్షేమ అభివృద్ధి కోసం అనేకసార్లు బటన్ నొక్కాడో ఆలోచించి రేపు జరగబోయే ఎన్నికలలో ఒక్కసారి జగన్మోహన్ రెడ్డికి బటన్ నొక్కి భారీ మెజార్టీతో గెలిపిద్దాం మన్నారు. నియోజకవర్గ పరిధిలో మీకు ఏ అవసరమైన నాకు ఫోన్ చేయండి తక్షణమే స్పందించి మీ సమస్యలను పరిష్కరించే అందుకు నిరంతరం మీకు అందుబాటులో ఉంటామన్నారు. పంగులూరు మండల పరిది లోని ప్రజలకు ఏసమస్య వచ్చినా మా బ్రదర్ శ్రీనివాస్ రెడ్డి అన్ని వేళలా అందు బాటులో ఉండి మీ సమస్యలని తీర్చేందుకు ఉంచాన న్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో . మ్యాత్యూ బాబు, బీ.వి కృష్ణారెడ్డి , స్వయంపు హనుమంత రావు, జడ్పిటిసి రాయిని ప్రమీల, ఎంపీపీ నాగమ్మ, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జంపని రవి, జంపాని రాజా, భాస్కర్ రాజు , ఏ.సీ.కాకి రవి, బాపట్ల వెలుగు పీడీ సిహెచ్ కృష్ణ, వైసీపీ నాయకులు, డాక్రా మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు హాజరయ్యారు.

# వాలంటీర్లే జగనన్న సైన్యం

## - వైసిపి ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి

### పంగులూరు వాలంటీర్ల తో ఆత్మీయ సమావేశం

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు వారదులైన వాలంటీర్లే జగనన్న సైన్యమని , వారి ద్వారానే నిరుపేదలకు సకాలంలో అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. స్థానిక పంగులూరు టీటీడీ కల్యాణలో పంగులూరు మండల వాలంటీర్ల ఆత్మీయ సమావేశం పులికం కోటిరెడ్డి



ఆధ్వర్యంలో ముఖ్య అతిధి పానెం హనిమి రెడ్డి పాల్గొనగా మంగళవారం సమావేశం జరిగింది. 250మంది వాలంటీర్ల పాల్గొనగా వారితో వారితో హనుమారెడ్డి మాట్లాడుతూ హనిమిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు అమ్మాయిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలను తీసుకెళ్తున్నారని ప్రతిపక్షాల ఆరోపణలు ఆరోపణలలో నిజం లేదన్నారు. వారి వాలంటీర్ల పనితీరును ప్రజలు గమనిస్తునేఉన్నారని, పాత రోజుల్లోలా అంత అమాయకంగా ప్రజలు ఎవరూ లేరన్నారు. జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలన్నా వాలంటీర్లే జగనన్న జన సైన్యంలా ప్రతి ఒక్కరికి వైయస్సార్ పథకాల గురించి వివరించి జగనన్నకు ఓటు వేసేలా చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న కాబట్టి మీకు సేవ రత్న, సేవా మిత్ర , సేవా వజ్ర అవార్డులతో గౌరవించి సన్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బివి కృష్ణారెడ్డి, మండల నాయకులు స్వయంపు హనుమంతరావు, వల్లపు రాము, కోటిరెడ్డి, జంపాని రవి, షేక్ ఖాసిం, పంగులూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు వాలంటీర్లు పలువురు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళా ఆర్థిక అభివృద్ధికి మహిళా సాధికారికకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేశారని ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు పూర్తిస్థాయిలో నాలుగు విడతల వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారని కనిగిరి వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జి దద్దాల్ నారాయణ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక వెలిగండ్ల మండల కార్యాలయంలో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం కరోనాలో కాలంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైన కూడా సంక్షేమ పథకాలు అందించాలని కొనియాడారు. వైయస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడతలు వెలిగండ్ల మండలంలోని 520 గ్రూపులుగాను 5,167 సభ్యులకు 4,21,64,000 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కింద నగదు అందించినట్లు వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తారని మాట తప్పి చివరకు ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ పథకం కింద



ఒక్కొక్క కేవలం రూ.10వేలు అందించాలని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని కానీ చంద్రబాబు ఇచ్చిన మాట ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు తప్పిన మాటకు శిక్షగా మహిళలు టిడిపిని 23 సీట్లకే పరిమితం చేసి వైఎస్‌ఆర్‌సీపీకి 1501 స్థానాలు అందించారని రాబోయే ఎన్నికల్లో కూడా మహిళలంతా వైఎస్‌ఆర్సిపికి అండగా నిలిచి వెలుగుల మండలంలో తన గెలిపిన ఒక సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెలుగు ఏపీఓ లక్ష్మీనారాయణ సీసీలు డాక్టర్ మహిళలు పాల్గొన్నారు. జిల్లా జడ్పీటీ సంఘ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రమణ మహాలక్ష్మి, వైసిపి కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, దేవా వెంకట్రామయ్య, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, గంజి రవీంద్రారెడ్డి, నాని, మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం కొత్తపేట-2 రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి ఐ.విశ్వనాధ్ విజిట్ చేయడం జరిగినది. ఇందులో భాగంగా రబికి సంబంధించి ఎవరైనా పంట వేసి



ఉంటే నమోదు చేయించుకోని రైతులు ఈ నెల 15 లోపు పంట నమోదు చేయించుకోవాల్సిందిగా రైతులను కోరారు. ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ కానీ ఒకవేళ ధాన్యం అమ్ముకోవాలి అంటే ఈ క్రాఫ్ బుకింగ్ అనేది తప్పనిసరి అని పేర్కొన్నారు. అదేవిధంగా వరిలో పంట కోత ప్రయోగాలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐకాశీ విశ్వనాథ్, ఏఎస్ఓ ప్రేమ, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు రామారావు, శివ నాగబాబు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలు ఆపాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు వెంటనే ఆపాలని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తెలిపారు. బీసీవై పార్టీ సభ్యత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలకు గోడ గడియారాలు ఇవ్వటం కొరకు రసీదులు ఉన్నా పోలీసులు బలవంతంగా వాటిని తీసుకు వెళ్ళటం దారుణమని ఆయన తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలందరూ రోడ్డు మీదికి వచ్చి ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి తప్ప ఒక వ్యక్తి మెప్పుకోసం పని చేయకూడదని, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## డ్రైవర్ల సంతకాల సేకరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: డ్రైవర్లకు ఇబ్బందికరంగా ఉన్న భారతీయ న్యాయ సంహిత - 2023 చట్టంలోని క్లాజ్ 106(1), (2) శిక్షలను ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్క్స్ ఫెడరేషన్ రాష్ర అధ్య క్షులు జి.శ్రీనివాసరావు కోరారు. మంగళవారం మద్దిపాడు, గుళ్ళాపల్లి లారీ యూనియన్ ఆఫీసు, గ్రోత్ సెంటర్‌లో సంతకాలు కార్యక్రమం చేపట్టారు. ఈకార్య



క్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఇళ్ల రిజిస్ట్రేషన్లలో నిర్లక్ష్యం వహించరాదు

### ఎం నిడమనూరు సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు (ఎన్.పి.ఐ.) ఇళ్ల రిజిస్ట్రేషన్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన టంగుటూరు మండలం ఎం. నిడమనూరు సచివాలయాన్ని సందర్శించి ఈ రిజిస్ట్రేషన్లు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. స్వయంగా కంప్యూటర్ ముందు కూర్చుని దీనికి సంబంధించిన లాగిన్లోని వివరాలను ఆయన పరిశీలించారు. ఆ సమయంలో సచివాలయానికి వచ్చిన ప్రజలతోనూ కలెక్టర్ మాట్లాడి స్థానికంగా సచివాలయం ద్వారా లభిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల రిజిస్ట్రేషన్ల విషయంలో పంచాయతీ సెక్రటరీ, వి.ఆర్.ఓ., డిజిటల్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేస్తూ ఈ ప్రక్రియను త్వరగా ముగించాలని ఆదేశించారు. ప్రభుత్వమే ఉచితంగా వీటికి రిజిస్ట్రేషన్ చేస్తున్న విషయాన్ని, దీని ద్వారా లబ్ధిదారులకు వివిధ రూపాలలో కలిగే ఆర్థిక ప్రయోజనాలను కూడా వారికి వివరించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఇన్ఛార్జి తహశీల్దార్ శ్రీనాథ్, స్థానిక అధికారులు ఉన్నారు.

## నారాయణ విద్యార్థుల్లో పరిమళించిన మానవత్వం, దానగుణం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ధారావారితోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ 5వ తరగతి విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వాటి ద్వారా వచ్చిన రూ.7వేలను శివం ఫౌండేషన్ వారి సహకారంతో నిరాశ్రయులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ విద్యా సంస్థల ఏజీఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ వేదవతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎంతో తోడ్పాటును అందించారు. చిన్నతనం నుండే విద్యార్థుల్లో ఇటువంటి సేవ, దాన గుణాలు పరిమళించినందుకు ఏజీఎం విద్యార్థులను మెచ్చుకున్నారు. ఈ విధంగా ప్రతీ సంవత్సరం ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రిన్సిపల్ వేదవతి తెలిపారు.

# టిడిపి-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఖాయం






### సమన్వయంతో పనిచేయండి సైకో ప్రభుత్వాన్ని సాగనంపండి

### మండల ఆత్మీయ సమావేశంలో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధికి రాష్ట్రభవిష్యత్ కోసం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అందులో భాగంగా వైసీపి ఆరాచక సైకోప్రభుత్వాన్ని సాగనంపడానికి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు సమయం సమన్వయంతో పనిచేయాలని మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం సిఎస్ పురం పట్టణంలో జరిగిన మండల టిడిపి ఆత్మీయ సమావేశం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ అధిష్ఠానం చేపట్టిన కార్యక్రమాలను పూర్తి చేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటున్నదని అదేవిధంగా పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతిఒక్కరికి గుర్తింపు ఇస్తామని రాబోవు ఎన్నికల్లో టిడిపి జనసేన గెలుపు లక్ష్యంగా మండలంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వర్గాలకు అతీతంగా పనిచేసి భారీమెజారిటీ సాధించాలని అంతే కాకుండా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలికవసతుల కల్పనకు ట్రిబుల్ ఐటి, నిమ్, ఇంటింటికి తాగునీరు, నడికుడి కాళహస్తి రైల్వేలైన్, వెలుగొండ నీరు పథకాలను సాధించడానికి ఎమ్మెల్యేగా నన్ను ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడును గెలిపిస్తేనే సాధ్య మని మౌలికవసతుల కల్పనతో నియోజకవర్గంలో వలసలు నివారించి ఉపాధి అవకాశాలు కల్పించ వచ్చన్నారు. అదేవిధంగా వైసీపి ప్రభుత్వ సైకోచేష్టల వలన రాష్ట్రప్రజలు పలుఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో అవినీతి ఇసుక, భూ, మద్యం, మైనింగ్ మాఫియాను నిర్మూలించి వైసీపి ఆరాచక కుట్రపూరిత కక్ష్యసాధింపు ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మండల టిడిపిఅధ్యక్షుడు బి.వెంగయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య (వెంకీ), మాజీ ఎంపిపి టి.పెద అల్లూరయ్య, యస్సీసెల్ కార్యదర్శి డి.మల్లికార్జున, ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు యన్ సి మాలకొండయ్య, షేక్ అబ్దుల్లా, పి.రవి కుమార్, షేక్ రజ్జాబ్ బాషా (జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి) తోటవెంకటరావు (చిన్నా), కె.యేసురత్నం, కె.మహబూబ్ బాషా, గోదాసు జయరాములు, జి.రామచంద్రారెడ్డి, కుక్కా తిరుపతయ్య, ఈశ్వరయ్య, సారె సుబ్బయ్య, ఆదినారాయణ, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, దొర తిరుపతయ్య, యం.నరసింహరాజు, పోకల మాల్యాద్రి, సుబ్బయ్య, కె.శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జగనన్న లేఔట్‌లో రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన జేసీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జగనన్న లేఔట్‌లో లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి నివేశ స్థలాల పట్టాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ కృష్ణ పరిశీలించారు. మంగళవారం అల్లూరు రెవెన్యూ పరిధిలోని అల్లూరు కొత్తపట్నం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. అల్లూరు సచివాలయం రెండు పరిధిలో 308కి గాను 128 రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. మిగిలిన 180 సత్వరమే చేయాలని ఆదేశించారు. కొత్తపట్నం సచివాలయం పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమాచారం సాంకేతిక కారణాలవల్ల డేటా ఓపెన్ కాకపోవడంతో డిస్ప్లే కాలేదు. దీంతో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ విజయవాడ సెక్రటేరియట్ కు ఫోన్ చేసి సత్వరమే సాంకేతిక కారణాన్ని అధిక మించాలని కోరారు. డేటా ఓపెన్ అయిన వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ సురేష్ ఈఓఆర్డి బాల చెన్నయ్య, అల్లూరు కొత్తపట్నం కార్యదర్శులు రామారావు, అల్లయ్య ఏఎస్ఓ కోటేశ్వరరావు, విఆర్వోలు సురేష్, వినోద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌ను ఇంటింటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు





### పోతురాజు కాలువ నిర్వాశితులకు అండగా ఉంటాం

### 2, 3 డివిజన్లలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

### కాలనీల్లో ఇంటింట పర్యటించిన దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్‌ను ఇంటింటికి పంపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, టిడిపిని గెలుపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం ఒంగోలు నగరంలోనిలోని 2వ డివిజన్ బిలాల్ నగర్, 3వ డివిజన్‌లోని పాపా కాలనీ నందు నిర్వహించారు. దామచర్ల ఇంటింట పర్యటించారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంతో పాటు ఒంగోలు అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజలంతా జగన్‌ను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న అరాచకపాలనను అంతం చేయాలంటే సమిష్టిగా టిడిపిని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, 2డివిజన్ అధ్యక్షులు రాయపాటి బాబురావు,3వ డివిజన్ అధ్యక్షులు పటాన్ ముహమ్మద్ ఖాన్, షైక్ కరీముల్లా, కొక్కిలగడ్డ లక్ష్మి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముత్తుముల సమక్షంలో 120 కుటుంబాలు టిడిపి తీర్థం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీవిట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, నియోజకవర్గ పరిశీలకుడు సుబ్బారెడ్డి సమక్షంలో కొమరోలు మండలం, నల్లగుంట్ల గ్రామానికి చెందిన పంకు మోహన్ యాదవ్ 120 కుటుంబాలతో సహా వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన మోహన్‌యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.



## పలువురు బిజెపిలో చేరిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం పొదిలి పట్టణంలో అమ్మవారి శాలలో జరిగిన కార్యక్రమంలో కాండ్ల సంఘం గాండ్ల సంఘం జిల్లా నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, కిరణ్ స్వామి, దాసరి లక్ష్మి, గుమ్మల సుబ్బారావు, సాదు వెంకట కోటేశ్వరరావు తదితరులని బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ఆంధ్ర రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని ప్రజలందరి అండదండలు బిజెపికే ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పాల్గొన్నారు.

## ఎస్సై అబ్దుల్ రహిమాన్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షేక్ అబ్దుల్ రహిమాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ టీచర్ మోజస్ బీసీ నాయకులు ఓబిన బోయిన రామాంజనేయులు, కాళంగి లక్ష్మణ్, మైనార్టీ నాయకులు షేక్ ఖాసిం వలి, భూపతి లక్ష్మణ్ తదితరులు కలిశారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ మంగళవారం నాడు ఒంగోలు డిఎస్పి ఎం.కిషోర్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి పద్ధతులు విఘాతం కలిగించే వారిపై సట్టారీత్యా చర్యలు చేపడతామని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏర్పాటు చేయడంలో తమ వంతు సహకారం ఇస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓట్లు వినియోగించుకుని అలాంటి ఘర్షణలకు పాల్పడవద్దని హెచ్చరించారు. త్వరలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారుమంచిలో పేస్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కారుమంచి గ్రామంలో ఈనెల 5 నుండి 11వ తేది వరకు వివిధ రకాల సేవా కార్యక్రమాలను కళాశాల విద్యార్థులచే ప్రారంభించారు. ఈ సందర్భంగా కారుమంచి గ్రామంలో 7 రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి మొదటి రోజులో భాగంగా గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంటర్ ప్రినర్‌షిప్ విధానాలు, దాని గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ యం.శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనయులు, ఏఓయం రమణబాబు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సిహెచ్ కోటిరెడ్డి పాల్గొన్నారు.

## పంగులూరును మోడల్ మండలంగా తీర్చిదిద్దుదాం



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసే పంగులూరు ను మోడల్ మండలంగా తీర్చిదిద్దుదాం అని ఎంపీడీవో కె.మృత్యుంబాబు అన్నారు. పంగులూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తేళ్ళ నాగమ్మ అధ్యక్షతన మంగళవారం పంగులూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.

## డ్రై డే కార్యక్రమంలో భాగస్వాములై నిరంతరం పాటించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: దోమలు వ్యాప్తి చెందకుండా నిరోధించేందుకు ఇంటింటికి వెళ్లి డ్రై డే కార్యక్రమాన్ని నిరంతరం పాటించాల్సిన ప్రాముఖ్యత ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం 1వ వార్డులో సచివాలయం ఆరోగ్య సిబ్బంది చేపట్టిన డ్రై డే కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని, పలు గృహాలను సందర్శించి గృహంలోని వారికి దోమలు వ్యాప్తి చెందకుండా ఉండుటకు ప్రజలకు అవగాహన కల్పించారు.

# బీసీలను అన్నీ విధాలుగా ఆదుకొనే బాధ్యత తెదేపాది

### గిద్దలూరు జయహో బీసీ కార్యక్రమంలో నూకసాని బాలాజీ





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని బీసీ సోదరులను అన్నీ విధాలుగా ఆదుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ గారు బీసీ సోదరులకు భరోసానిచ్చారు. తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణం మండపంలో నిర్వహించిన "జయహో బీసీ" కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ గారు మరియు గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకుడు సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎల్లవేళల వెన్నుదన్నుగా నిలిచింది బీసి సోదరులే అని అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీ సోదరులకు పెద్ద పీట వేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టటం జరిగిందని రాబోయే రోజుల్లో బీసీ సోదరులకు మరింత సంక్షేమం అందించటం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. బీసీ సోదరుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ సోదరుల పై దాడులు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారని, వైసీపీ నాయకుల దాడులకు అనేకమంది బీసీలు అసువులు బాసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సోదరులకు రక్షణ చట్టం అమల్లోకి తెస్తామని, బీసీ సోదరుల పై దాడులు చేయాలంటే వణుకు పుట్టేలా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులు, అన్నీ వర్గాల ప్రజలు టీడీపీ జనసేనల కు మద్దతుగా నిలిచి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ బీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన ఊరికి-మన శివన్న

### - బూచేపల్లి కుటుంబానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థాయి అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో మునిగితేలుతున్నారు. అందులో భాగంగా మంగళవారం కురిచేడులో దర్శి నియోజకవర్గం ఇన్చార్జి దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రజల్లోకి తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. కురిచేడు గ్రామానికి వచ్చిన బూచేపల్లి కుటుంబానికి వైఎస్ఆర్‌పి నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితో పాటుగా జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ కూడా వచ్చారు. వారి రాకతో కురిచేడు మండల వైఎస్ఆర్‌పి నాయకులలో, కార్యకర్తలలో, నూతన ఉత్సాహంతో ఆయన వెంట నడిచారు. ఆయన కురిచేడు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించండి గత 25 సంవత్సరాలుగా మీ వెంటే ఉంటున్న మీకోసమే నా ప్రతి అడుగు మీ సంక్షేమమే నా ఆశయం మీ సమస్యలే పరిష్కరించడానికి నేను ఉన్నానని నన్ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దీవించి మీ వద్దకు పంపాడు అని మీరు మా బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించి మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించాలని నేనెప్పుడూ మీ అంటే ఉంటూ మీకోసమే మీ పిల్లల భవిష్యత్తు కోసమే మీ గ్రామాల అభివృద్ధి కోసమే మీ సమస్యల పరిష్కారం కోసమే మీతో ఉంటానని నా ఆశయం ఆశయాలు లక్ష్యాలు ద్వేయం అన్ని ఈ దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తూ చూపించాలనే ఉద్దేశంతో మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం కోసం దర్శిలో శాశ్వత గృహాన్ని ఏర్పాటు చేశానని ఇక దర్శిని వీడేది లేదని నేను, నా తరువాత నా వారసత్వం నియోజకవర్గ ప్రజల వెంట ఉంటుందని ఆయన ప్రసంగించారు. ఆయన పిదా అయిన ప్రజలు హర్షధ్వనులు చేశారు. అనంతరం ఆయన కురిచేడులో అనేక కార్యక్రమాలు కు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈద్గా నిర్మాణాని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కురిచేడు గ్రామానికి సాయంత్రం ఆరు గంటలకు వచ్చి మొదటగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు పూజలు నిర్వహించారు. అనంతరం హరిజనవాడ సిసి రోడ్డు కొరకు ఐదు లక్షల జడ్పీ నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం క్రిస్టియన్ పాలెంలో మరో ఐదు లక్షల సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. అలాగే పదిలక్షల వ్యయంతో మంచినీటి కొరకు అంతర్గత పైపులైన్లు ఏర్పాటు చేయటం కోసం పది లక్షలు జడ్పీ నిధులు మంజూరు చేశారు. తరువాత వాల్మీకి బజారు లోనీ ఈరన్న స్వామి వారి దేవాలయం వద్ద మురికి నీటి కాలువ నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ముస్లిం మైనార్టీల ప్రార్థన కోసం ఈద్గా కు దండ పరుపు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 15 లక్షలు జడ్పీ నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవం చేశారు. ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట వైఎస్ఆర్‌పి పార్టీ మండల కన్వీనర్ సుబ్బయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, జెడ్పీటిసి నుస్సుం నాగిరెడ్డి, ఎంపీటీసీ బుల్లం వెంకట్ నర్సయ్య, మండల మైనార్టీ కో ఆప్షన్ పర్సన్ సయ్యద్ ఖాసిం, పంచాయతీ సర్పంచ్ కెసనపల్లి కృష్ణయ్య, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, కోలా సంతోష్, కంబంపాటి జోసెఫ్, బోరిగొర్ల శ్రీను యాదవ్, అనకొండ వెంకటనారాయణ, పూల కొట్టు నరసింహ, కొండలు బ్రదర్స్, మౌలాలి వైయస్సార్‌పి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన మున్సిపల్ సిబ్బంది



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన కే.డానియేలు జోసఫ్ ను మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ ఛాంబర్లో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీఈ సుబ్రహ్మణ్యం, మున్సిపాలిటీ ఏఈ కోటేశ్వరరావు, సచివాలయం ఇంజనీరింగ్ సెక్రటరీలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర ఎంపిపిల సంఘం అధ్యక్షులు మేకలను కలిసిన ఎంపిపి



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు, రాష్ట్ర ఎంపిపిల సంఘం అధ్యక్షులు మేకల హనుమంతరావును మంగళవారం అమరావతి కార్యాలయంలో ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మేకల హనుమంతరావుకు శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ఎంపిపిలు అందరూ కలిసికట్టుగా ఉన్నారన్నారు.మండలాల్లో ఎంపిపిలు ప్రజలకు మంచి సేవలందించి మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గార్లపాడు గ్రామ సచివాలయం పరిధిలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ -2 కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనకు మద్దిపాడు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ టీ.సుగుణమ్మ సందర్శించారు వారుహెల్త్ క్యాంపు జరుగుతున్న అన్ని కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్లపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగిరెడ్డి, గార్లపాడు ఎంపీటీసీ ప్రభాకర్ పాల్గొన్నారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పద్మావతి, పిహెచ్ఎన్ సూపర్వైజర్స్ బాలకోటయ్య, సీతమ్మ, నాగరాజు, జయరాజు, ఆత్మలిక్ ఆఫీసర్, ఫార్మసిస్ట్ శాంతిశ్రీ, సచివాలయ హెల్త్ సెక్రటరీస్, ల్యాబ్ టెక్నీషియన్ వరలక్ష్మి, సిహెచ్ఓఎస్, యంయల్‌హెచ్‌పియస్, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా



దర్శి, మేజర్‌న్యూస్: ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేస్తానని ఎన్నికల ప్రచార సభలో దర్శి మాజీ ఎమెల్యే, ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కోరారు. నగర పంచాయతీ పరిధిలోని రెండో వార్డు కొత్త పాలెంలో మన దర్శి మన శివన్న కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాజన్న బిడ్డ జగనన్నకు, శివ ప్రసాద్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలును అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందానారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న చెప్పిన విధముగానే డ్వాక్రా మహిళాకు ఋణ మాఫీ చేశారని, దర్శి మండలంలో సుమారు 12కోట్లు రూపాయలు అక్క చెల్లెలు ఋణాలు మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో జగన్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అభివృద్ధి చేసాడని అన్నారు. కొత్త పాలెంలో బూచేపల్లి కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్త బాలసుబ్రహ్మణ్యానికి దద్దాల నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సురవారిపల్లి గ్రామానికి చెందిన మల్లె బోయిన బాలసుబ్రమణ్యం మంగళవారం నాడు గుండెపోటుతో మరణించటంతో ఆయన పార్థవ దేహాన్ని కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. వారి వెంట వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, నాగూర్ యాదవ్, కార్యకర్తలు ఉన్నారు.

## 11న గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిలో ఈనెల 11వ తేదీన ఉదయం10 గంటలకు కొత్తూరులో గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు సీనియర్ వైద్యులు దరిశి గోపీనాథ్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ప్రసాద్ రెడ్డి, వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డితో పాటు అధికారులు ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, డిఎస్పి ఆర్ రామరాజు, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఛైర్మన్ వివి మనోహర్రావు పాల్గొంటారని వివరించారు. గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు 24 గంటలతో పాటు పేదలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలు ఆసుపత్రి వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# భట్టిప్రోలులోనే తెలుగు లిపి ఆవిష్కృతం

- భట్టిప్రోలు బౌద్ధారామం చారిత్రాత్మక ప్రసిద్ధికి రూపం
- బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సందర్శన



బాపట్ల, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు బౌద్ధ స్థూపం ప్రపంచ బౌద్ధరామాలలోనే విశిష్టత సంతరించుకొంది. ఇది బుద్ధుని ధాతువుపై నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. తెలుగు లిపి భట్టిప్రోలులోనే ప్రారంభమైనట్లు ఆధారాలు లభించాయి. మౌర్యలిపిలోని 23 అక్షరాలను ఈ స్థూపం వద్దనే కనుగొన్నట్లు ఆధారాలున్నాయి. స్థూపంలో లభ్యమైన శాసనాల ప్రకారం భట్టిప్రోలు గ్రామం ప్రజాస్వామిక విలువలకు నెలవైన గణతంత్ర రాజ్యంగా తెలుస్తోంది. క్రీ.పూ. నాలుగో శతాబ్దంలో మెగస్తనీసు పేర్కొన్న 30 ఆంధ్ర దుర్గాలలో భట్టిప్రోలు ఒకటి. కుబేరుడు అనే రాజు స్థూప విహారాలను నిర్మించి గొప్ప బౌద్ధక్షేత్రాన్ని రూపొందించినట్లు స్పష్టమ వుతుంది. చక్రాకారంలో నిర్మించిన ఈ స్థూపం 40 అడుగుల ఎత్తులో ఉంది. స్థూపం ఆవరణలో 1700 చదరపు గజాలుగా వుంది. కాలగర్భంలో కలసి పోయిన భట్టిప్రోలు బౌద్ధస్థూపం ప్రాశస్త్యం క్రీ.శ. 1870 నుంచి వెలుగులోకి వచ్చింది. స్థూపంలోని చారిత్రక నిక్షేపాలపై 1892లో అలెగ్జాండర్ తవ్వకాలు జరిపించారు. చక్రాకార పునాదులపై నిర్మించిన బృహత్ స్థూపం మధ్య ఇటుకలతో అమర్చిన రంధ్రం వుంది. దీనిలో ఒకదాని దిగువన మరోకటి వంతున మూడు శిలామంజూషికలు లభించాయి. మొదటి పేటిక 14 అడుగుల ఆరు అంగుళాల లోతున, రెండవ పేటిక 17 అడుగులు, మూడవ పేటిక 18.6 అడుగుల లోతున లభించాయి. 1960-70 సంవత్సరాలో తవ్వకాలు జరిపినప్పుడు క్రీ.పూ. మూడవ శతాబ్దం నుంచి క్రీ.పూ. 4వ శతాబ్దం మధ్యకాలం నాటి ప్రాచీన చారిత్రక అవశేషాలు లభించినట్లు, వీటిలో సున్నంతో రూపొందించిన బుద్ధుని తల, నాగరాజు ప్రతిమ ముఖ్యమైనవిగా గుర్తించారు. స్థూపం ఆవరణలో విహార అవశేషాలు బయట పడ్డాయి. విహారంలో 8 గదులు రెండు దిశలలో నిర్మించివున్నాయి. ఒక్కొక గదికి మూడువైపులా అర్ధగోళాకారపు గోడలు వున్నాయి. చక్రాకార స్థూప నిర్మాణం భట్టిప్రోలులో ప్రారంభమై అమరావతి, నాగార్జున కొండ స్థూపాలతో పరిణితి చెందినట్లు తెలుస్తోంది. భట్టిప్రోలు స్థూపంలో లభించిన శిలామంజూషికలు మరెక్కడాలభించిన దాఖలాలు లేవని చరిత్రకారులు అంటున్నారు. ఈ మంజూషికలలో పవిత్రమైన బుద్ద దాతువులు నిక్షిప్తమైవున్నట్లు మంజూషికలపై చెక్కబడిన శాసనాలలోని అక్షరాలకు తెలుపు రంగు పూయబడి స్పష్టంగా చదవగలిగేటట్లు వున్నాయి. ఈ లేఖనాలు పరిశీలిస్తే తెలుగు లిపి భట్టిప్రోలులోనే ప్రారంభమైన్నట్లు తెలుస్తోంది. భట్టిప్రోలు శాసనాలలో దక్షిణ మౌర్యలిపికి చెందిన 23 అక్షరాలు వున్నాయి. భట్టిప్రోలులో లభించిన శిలామంజూషికలను చెన్నైలోని పురావస్తు ప్రదర్శన శాలలో భద్రపరిచారు. మౌర్యలిపికి చెందిన 23 అక్షరాలలో గ, శ, అనే అక్షరాలు మౌర్యలిపిగానే వున్నాయి. భ, ద అనే అక్షరాలు దాదాపు మన తెలుగు వర్ణాలకు దగ్గరగా వున్నాయి. ఇవి కూడా మౌర్యలిపిలోనివే, ఘ, జ, మ, ల, ష అనే ఐదు అక్షరాలున్నాయి. గ, మ అనే వర్ణములు మౌర్యుల కన్నా ప్రాచీన రూపంగా వున్నాయి. అశోకుని శాసనాలలో కనిపించని 'ళ' ఇక్కడ వుంది. వీటిని బట్టి చూస్తే ఈ శాసనాలు అశోకుని శాసనాలకన్నా ప్రాచీనమయినవని భావించాల్సి వస్తుంది.

# అభిమానులతో కదిరి బాబురావు భేటి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీశాస నసభ్యులు కదిరి బాబురావును నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల ముఖ్యఅనుచరులు, అభి మానులు భారీసంఖ్యలో తరలివచ్చి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూ గతంలో శాసనసభ్యునిగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి గతంలో ఎవరూ చేయనివిధంగా ప్రభుత్వం నుండి అధికంగా నిధులు మంజూరు చేయించి నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అంతర్గత సిమెంట్ రహదారులు గృహనిర్మాణాలు,మంచినీటి వాటర్ ప్లాంట్లు మంజూరు చేసి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్ది అంతేకాకుండా పామూరు సిఎస్ పురం కనిగిరి డబుల్ రోడ్లనిర్మాణం, చెరువుకట్టలు, వంతెనలు, ట్రిబుల్ ఐటి, డయాలిసిస్ సెంటర్, వైద్యశాలల నిర్మాణం అంతేకాకుండా మైదుకూరు సింగరాయకొండ జాతీయ రహదారి, మరెన్నో అభివృద్ధి పనులుచేసి అవినీతి కక్ష్యాసాదింపు లేకుండా నియోజకవర్గ అన్నివర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన మీకు వైసీపి అధిష్ఠానం ఇంచార్జిగా ప్రకటించకపోవడం ఆశ్చర్యానికి గురిచేసినట్లు నియోజకవర్గ ప్రజల అశీర్వాదాలతో మీరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలని భారీమెజారిటీ సాధించి గెలిపించే బాధ్యత మేము తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ నాయకులు అభిమానులు ఎవరూ తొందరపడి ఆవేశాలతో నిర్ణయం తీసుకుని పార్టీలు మారవద్దని వైసీపి అధిష్ఠానం నియోజకవర్గ ఇంచార్జిగా మాత్రమే దద్దాల నారాయణను నియమించినట్లు మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉన్నదని అంతవరకు ప్రతిఒక్కరూ ఓపిక పట్టాలని తెలిపి మరోమారు అందరం కలిసి సమావేశమై చర్చించుకుని నిర్ణయం తీసుకుందామని అభిమానులకు సర్దిచెప్పారు. ఈసమావేశానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీ సంఖ్యలో కదిరి బాబురావు అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 29 లోపు ఆర్సీ రెన్యువల్ చేయించుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి ఒక్క దుకాణం దారులు ఈనెల 29వ తారీకు లోపల తమ షాపులకు సంబం ధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వై.సుబ్బరాయుడు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం 1988 కింద ప్రతి ఒక్క దుకాణం, సంస్థలు, గోడౌన్, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని చెప్పారు. కార్మిక కమిషనర్ విజయవాడ వారు 3-1-24 నిర్వహించిన కాన్ఫరెన్స్ సూచించిన ప్రకారం నమోదు కాని దుకాణం సంస్థ లను రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 29వ తేదీ లోపల పూర్తి చేయించుకోవాలన్నారు. ఈ విషయము ను కనిగిరి వర్తక యాజమాన్య సంఘాల వారికి తెలియజేస్తున్నామని తెలిపారు.

# మోపిదేవి పై అభిమానంతో గుండెలపై పచ్చ బొట్టు



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అందరి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావును నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించాలని నిజాంపట్నం మండలం, కొత్తపాలెం గ్రామానికి చెందిన రామాని నాగ సురేంద్ర మంగళవారం మోపిదేవి వెంకటం ఀమణారావు చిత్రాన్ని తన గుండెలపై ముద్రించుకున్నారు ఈ సందర్భంగా ఆ యువకుడు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అంటే తెలియని వ్యక్తి రాష్ట్రంలో ఎవరు ఉండరని ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్నికుల క్షత్రియులందరూ తమ కులానికి పెద్దగా భావిస్తూ ఉంటారన్నారు. అతి ముఖ్యంగా రేపల్లె నియోజకవర్గ ప్రజలకు అయితే ఆయన గురించి చెప్పనవసరం లేదని 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం తో ప్రజాక్షేత్రంలో మూడు సార్లు వరుసగా గెలిచి రికార్డు నెలకొల్పి శాసనసభ్యునిగా,రాష్ట్ర మంత్రి గా,ఎమ్మెల్సీ, ఎంపీగా అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఇటీవల కాలంలో వైసీపీ అధిష్టానం సామాజిక వర్గాల పేరుతో కొందరు తప్పుడు సర్వేలతో అధిష్టానం ఏకీభవించి మోపిదేవిని కాదని వేరే వారికి బాధ్యతలు అప్ప చెప్పడం మోపిదేవి అభిమానులుగా మా మనసును ఎంతో కలిసి వేసిందని యువకుడు ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత ఎంపీ మోపిదేవి నియోజకవర్గస్థాయిలో అనేక సార్లు మీటింగ్ లు పెట్టి సీఎం జగన్ నిర్ణయమే తుది నిర్ణయం నాతో పాటు మీరు కూడా పార్టీకి పని చేయవలసిందే అని పార్టీ నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అయినప్పటికీ ఇప్పటికీ 90% పార్టీ క్యాడర్ మొత్తం నిశబ్దం గా ఉంటూ మోపిదేవి కి సీట్ ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నామని మోపిదేవి లాంటి నాయకుడిని నియోజకవర్గానికి దూరం చేయటం పార్టీకి నష్టమని అనేక రకాలుగా వైసిపి పార్టీలోని నాయకులు కార్యకర్తలు వారి సోషల్ మీడియా ఎకౌంట్ లలో పోస్టులు పెట్టి అధిష్టానానికి తెలియజేయటం జరిగిందని అలానే మోపిదేవి కి రేపల్లె నియోజ కవర్గం బాధ్యతలు అప్పజెప్పాలని రాష్ట్రస్థాయి లో ఉన్న అగ్నికుల క్షత్రియ కుల పెద్దలు వినతి పత్రాలు సీఎం కార్యాలయానికి అందజేయడం జరిగిం దని తెలిపారు. నియోజకవ ర్గంలో తన తల్లి పుట్టిల్లు ఉన్న నిజాంపట్నం మండలం, కొత్తపాలెం గ్రామ పం చాయతి వర్మాపు రంకు చెందిన రామా నీ నాగ సురేంద్ర వృత్తి రీత్యా విజయ వాడ లో ఉంటున్నారు. ఆ యువకుడు ఓ అడుగు ముందుకేసి పార్టీ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని మోపిదేవి కి బాధ్యతలు అప్ప చెప్పాలని వినూత్న రీతిలో మోపిదేవి మాకు దేవుడు తో సమానమని మోపిదేవి వెంకటరమణ రావు ఫోటోని తన గుండెలపై వేయిం చుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు. అధిష్టానం ఇప్పటికైనా నియోజ కవర్గానికి మోపిదేవి చేసిన కృషిని గుర్తించి సీట్ కేటాయించాలని కరోనా సమయంలో వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఎందరికో మోపిదేవి కుటుంబ సభ్యులు ఎంతగానో ఉప యోగపడ్డారని నియోజకవర్గ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవ చేసి వారి హృద యాలలో సుస్థిర స్థానం సంపా దించు కున్న వ్యక్తిని కాదని వేరే వారికి కేటా యించడం ఎంతవరకు సమం జసం అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా తిరగని గ్రామం లేదని ఎక్కని మెట్లు లేవని ఇంత కష్టపడి నియోజకవర్గంలో వైసిపి స్థాయిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తిని కాదని వేరే వారికి కేటాయించడం మోపిదేవి అభిమానులను అవమాన పరచడమేనని అధిష్టానం తప్పుడు సర్వేలను పక్కనపెట్టి నియోజకవర్గంలో మోపిదేవి చేసిన అభివృద్ధి గుర్తించాలని కోరారు.